PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

సోమవారం 22-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 110 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

# సైన్సుతో సంప్రదాయ వైద్యం జట్టు కట్టాలి: ప్రధాని మోదీ

దిల్లీ: సంప్రదాయ వైద్యానికి అర్హతకు తగ్గ స్థానం ఇంతవరకూ లభించలేదని ప్రధాని మోదీ శుక్రవారం పేర్కొన్నారు. ఈ వైద్యానికి జనబాహుళ్యంలో ఆదరణ, విశ్వాసం పెంపొందాలంటే అది విజ్ఞానశాస్త్రంతో జట్టుకట్టాలని ఆయన అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) సంప్రదాయ వైద్యంపై నిర్వహించిన సదస్సులో మోదీ ప్రసంగించారు. పరిశోధనను బలోపేతం చేయడం, డిజిటల్ టెక్నాలజీ వినియోగం, విశ్వసనీయమైన నియంత్రణ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవడం ఈ వైద్యానికి ఊతమిస్తాయని పేర్కొన్నారు. “భారత్ ఈ విషయంపై నిరంతరం పనిచేస్తోంది. ఉదాహరణగా అశ్వగంధ ప్రభావాన్ని గురించి మీరు ఈ సదస్సులోనే చూశారు. కోవిడ్ కాలంలో దాని వైద్య ప్రభావం ప్రపంచానికి తెలిసి వచ్చి డిమాండు విపరీతంగా పెరిగిపోయింది” అని ప్రధాని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని ఆయుష్‌కు సంబంధించి “మై ఆయుష్” పేరుతో రూపొందించిన సమగ్ర సేవల పోర్టల్‌ను ప్రారంభించారు. ఆయుష్ ఉత్పత్తులు, సేవలకు ప్రమాణంగా నిలిచే ఆయుష్ మార్క్‌ను కూడా ఆవిష్కరించారు. అశ్వగంధ ఔషధిపై పోస్టల్ స్టాంపునూ విడుదల చేశారు.

సంప్రదాయ వైద్యం ఆధునిక జగతి ఎదుర్కొంటున్న అనేక ఆరోగ్య సమస్యల పరిష్కారానికి సాయపడగలదని డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనోమ్ పేర్కొన్నారు. ఆధునిక విజ్ఞాన శాస్త్రం, సంప్రదాయ విజ్ఞానం ఒకదాన్ని మరొకటి పరిపూర్ణం చేస్తాయని భారత్ ప్రపంచానికి చాటిందని ఆయన అన్నారు.



ప్రధాని మోదీతో టెడ్రోస్

## స్పైస్‌జెట్ ప్రయాణికుడిపై.. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ దాడి..!



ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన పైలట్ తనపై భౌతిక దాడికి పాల్పడ్డాడని స్పైస్‌జెట్ విమాన ప్రయాణికుడు అంకిత్ దివాన్ ఆరోపించారు . ఈ ఘటనపై ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానయాన సంస్థ స్పందించింది.

పేజి 2లో

## శక్తిమంతమైన దేశమైనా సరే..

తమ ఇష్టాలను ఇతరులపై రుద్దొద్దు: జైశంకర్



# వారిని హెచ్చరిస్తున్నా..

## రాజకీయ నిర్ణయం వరకూ తీసుకెళ్లొద్దు: పవన్ కల్యాణ్



పెరవలి: బూర్గుల రామకృష్ణారావు, పొట్టి శ్రీరాములు ఎప్పుడూ తన గుండెల్లో ఉంటారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం పెరవలిలో అమరజీవి జలధార పథకానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు 5 జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా 1.20 కోట్ల మంది దాహార్తి తీర్చాలన్నది లక్ష్యమన్నారు. ఎక్కువ తీర ప్రాంతాలు కలిపేలా ప్రాజెక్టు రూపకల్పన చేసినట్లు చెప్పారు.

పేజి 2లో

## ‘బిఐఈఏపీ’కి ఎన్‌సీవీఈటీ గుర్తింపు రాష్ట్రానికి గర్వకారణం: మంత్రి లోకేశ్



2లో

## 21న కేసీఆర్ అధ్యక్షతన బిఆర్ఎస్ కీలక సమావేశం



2లో

## 74% సమస్యల పరిష్కారం.. గొప్ప విజయం



2లో

సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి. చిత్రంలో మంత్రులు పొన్నం, జూపల్లి

# ప్రేమించే గుణాన్ని పంచిన ఏసు ప్రభువు



- ఎల్బీనగర్ క్రిస్మస్ వేడుకల్లో సిఎం రేవంత్
- ఆజ్మీర్ దర్గాకు సిఎం ఛాదర్ సమర్పణ

హైదరాబాద్,డిసెంబర్20 :
ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి జరుపుకునే పండుగగా క్రిస్మస్.. ద్వేషించే వారికి కూడా ప్రేమించే గుణాన్ని ఏసు ప్రభువు మానవాళికి స్ఫూర్తిగా అందించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా డిసెంబర్ ఒక మిరాకిల్ మంత్‌గా మారిందని వ్యాఖ్యానించారు. రాజకీయంగా భారీ మూల్యం చెల్లించి, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీకి నష్టం జరిగినప్పటికీ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే, గతంలో సోనియా గాంధీ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌ను తీసుకొచ్చి పేదలకు భరోసా కల్పించారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈరోజు తెలంగాణలో తమ ప్రభుత్వం పేదలకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. అలాగే, విద్య, వైద్యం లాంటి కీలక సేవలను ప్రభుత్వంతో సమానంగా క్రిస్టియన్ మిషనరీలు కూడా పేదలకు అందిస్తూ, సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, సేవ, త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుంది.. ఆ విలువలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇదిలావుంటే అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాదర్ సమర్పించారు. ఈ క్రాయక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఫహీం ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మైనారిటీ నేతలు హాజరయ్యారు..

# సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ



- ఇప్పటికే 28లక్షల34 వేల మెట్రిక్ టన్నులు పూర్తి
- మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

విజయవాడ,డిసెంబర్20: రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 28లక్షల34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లాలోని తోట్లవల్లూరు మండలంలో మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం పర్యటించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రజలకు మరో రెండేళ్లు కష్టాలు తప్పవు:



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల రాష్ట్ర ప్రజలకు మరో రెండేళ్లు కష్టాలు తప్పవని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి ఉండదని విమర్శించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను తెలంగాణ భవన్‌లో సన్మానించిన ఆయన.. రైతులు యూరియా కోసం యుద్ధాలు చేయాల్సిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందన్నారు.

# సంపాదకీయం

## జీ రామ్ జీ మహాత్ముని రెండో హత్య

మహాత్మాగాంధీని 1948, జనవరి 30న హత్య చేశారు. ఆ దురాగతానికి పాల్పడిన హంతకుడిని తన భావజాలమూ, ప్రచారమూ పురిగొల్పాయన్న ఆరోపణను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తీవ్రంగా తిరస్కరించింది. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ తమ కార్యకలాపాలపై విధించిన నిషేధం పూర్తిగా న్యాయ విరుద్ధమని సంఘ్ వాదించింది. ఆరెస్సెస్ వాదనను మాట వరసకు ఒప్పుకుందాం. అయితే 'సంఘ్'కు, దాని ఆశీస్సులతో ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీకి ఒక ప్రశ్నను సంధిద్దాం: అపూర్వ సామాజిక%-%ఆర్థిక కార్యక్రమం అయిన 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' పేరు నుంచి మహాత్మాగాంధీని ఎందుకు తొలగించారు?జాతిపిత మహాత్మాగాంధీ పేరిట ప్రారంభించిన 'మహాత్మాగాంధీ నేషనల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీమ్' (ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఎస్) పార్లమెంటు చట్టం ఆధారంగా ఉనికిలోకి వచ్చింది. ఆ 'ఉపాధి హామీ' చట్టాన్ని, పథకాన్ని రద్దుచేసేందుకై ప్రభుత్వం ఒక బిల్లు (నెంబర్ 197/2025)ను ప్రవేశపెట్టింది (గురువారం నాడు లోక్‌సభలో ఈ బిల్లు ఆమోదం పొందింది). ఆ బిల్లులోని సెక్షన్ 37(1) ఇలా ఉన్నది: 'సెక్షన్ 10లో పేర్కొన్న విధంగా ప్రభుత్వం జారీ చేసే నోటిఫికేషన్ ప్రకారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం%-%2005 సమస్త నియమ నిబంధనలు, నోటిఫికేషన్లు, పథకాలు, ఉత్తర్వులు, మార్గదర్శక సూత్రాలు రద్దవుతాయి.' ఆ బిల్లు ఇంకా ఇలా పేర్కొంది: 'సెక్షన్ 8(1)కు అనుగుణంగా ప్రతి రాష్ట్ర ప్రభుత్వమూ ఒక ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి కుటుంబానికీ 125 రోజులపాటు వేతన ఆధార ఉపాధికి హామీనిచ్చే ఒక పథకాన్ని రూపొందించాలిబీ బిల్లు మొదటి షెడ్యూలులో నిర్దిష్టంగా పేర్కొన్న అంశాలను అనుసరించాలి. ఆ షెడ్యూలులోని మొదటి అంశం%-% చట్టంలోని సెక్షన్ 8 కింద అన్ని రాష్ట్రాలు నోటిఫై చేసే పథకం పేరు ఇలా ఉండి తీరాలి: "వికసిత్ భారత్%-% గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్): వీబీ%-% జీ రామ్ జీ స్కీమ్". చట్టం పేరు సంక్లిష్టంగా ఉన్నది. హిందీయేతర భాషల వారికి అర్థంకాని విధంగా కూడా ఉన్నది. అటువంటి భారత పౌరులను అవమానించడమో లేదా నిరాదరించడమో కాదా అది?

ఏడాదికి 100 రోజుల పాటు ఉపాధి కల్పించే లక్ష్యంతో యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుపరిచిన ఉపాధి హామీ పథకం గ్రామీణ భారతంలో 12 కోట్ల కుటుంబాల మనుగడకు జీవనాడిగా వర్ధిల్లింది. ఏ రోజూ ఆకలి మంటలతో, రేపటి రోజుపై నిరాశా నిస్పృహలతో నిద్రకు ఉపక్రమించాల్సిన అగత్యాన్ని కోట్లాది కుటుంబాలకు ఆ ఉపాధి హామీ తొలగించింది. అది పేదలను ఉద్ధరించింది. నిరుపేదలను ఆదుకున్నది. ముఖ్యంగా క్రమబద్ధమైన ఆదాయం లేని మహిళలు, వృద్ధులకు ఆర్థిక భద్రత కల్పించింది. మహిళలకు ఆదాయాన్ని సమకూర్చడం ద్వారా వారికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సమకూర్చింది. కుటుంబంలోనూ, సమాజంలోనూ వారికొక సాధికారత కల్పించింది. తమ అమ్మమ్మలు, నాన్నమ్మలు ఊహించలేని ఆర్థిక సాధికారత ఈ తరం గ్రామీణ మహిళలకు సమకూరడంలో ఉపాధి హామీ పథకం పాత్ర విస్మరించలేనిది. పేదలు, నిరుపేదలు కించిత్ నిశ్చింతగా బతికేలా చేసింది. మోదీ సర్కార్ సంకల్పించిన చట్టం కోట్లాది కుటుంబాలకు ఈ ఆర్థిక, సామాజిక ప్రయోజనాలను క్రూరంగా కాలరాసింది.

యూపీఏ ప్రభుత్వ మొదటి బడ్జెట్ (2004%-%05) ప్రసంగంలో నేను ఇలా చెప్పాను: 'బడ్జెట్ సమస్త కేటాయింపుల మొదటి లబ్ధిదారులు పేదలే కావాలనేది మా అభిమతం. ఆ సంకల్పంతోనే జాతీయ ఉపాధి హామీ చట్టం అమలుకు చురుగ్గా చర్యలు చేపడుతున్నాం. పేద కుటుంబాలలో శారీరక శ్రమ చేయగల ప్రతి వ్యక్తికీ ఏడాదికి 100 రోజులపాటు తప్పనిసరిగా ఉపాధి కల్పించేందుకు హామీ పడడమే మా లక్ష్యం...' 'జీవనోపాధి భద్రతకు హామీ' అనేది ఆ చట్టం ఆత్మ. దాని ప్రధాన లక్షణాలు: ఉపాధి హామీ పథకం సార్వజనీనమైనది. డిమాండ్ ఆధారితమైనది. ఏడాది పొడుగునా అది అమలవుతూనే ఉంటుందిబీ ఉపాధి హామీ లబ్ధిదారుల వేతనాలు కేంద్ర ప్రభుత్వమే చెల్లిస్తుందిబీ ఈ పథకం అమలుకు అవసరమైన ఆర్థిక వనరులను కేంద్రం సమకూరుస్తుంది. పనులకు అవసరమైన సామగ్రి వ్యయంలో 25 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందిబీ ఉపాధి కల్పనకు తిరస్కృతుడైన వ్యక్తి నిరుద్యోగ భృతికి అర్హుడుబీ భవిష్యత్తులో మహిళా శ్రామికులకు మరింత ప్రయోజనకరంగా ఈ పథకాన్ని అమలుపరచడంపై ప్రభుత్వం దృష్టి పెడుతుంది.

నరేంద్ర మోదీ ప్రభుత్వం సంకల్పించిన కొత్త చట్టమూ, పథకమూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రయోజనాలు అన్నిటినీ ధ్వంసం చేసింది. కొత్త చట్టం ప్రకారం, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తన అవసరాలకు అనుగుణంగా ఉపాధి హామీ పథకాన్ని రూపొందించుకోవాలి. దాని అమలుకు అయ్యే వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో భరిస్తాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రానికి నియమ నిబంధనల ప్రకారం నిధులు కేటాయిస్తుంది. అమలు వ్యయాలు కేంద్రం కేటాయింపుల కంటే అదనంగా ఉన్న పక్షంలో ఆ అదనపు ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరించి తీరాలి. ఏ ఏ ప్రాంతాలలో పథకం అమలవుతుందో కేంద్ర ప్రభుత్వమే నోటిఫై చేస్తుంది! ఇది డిమాండ్ ఆధారిత పథకాన్ని దొంగచాటుగా సరఫరా ఆధారిత పథకంగా మార్చివేయడమే కాదూ? రాష్ట్ర ప్రభుత్వాలు ఏడాదికి 125 రోజుల చొప్పున గ్రామీణ పేదల కుటుంబాలకు ఉపాధి కల్పన చేయడమనేది ఒక భ్రమ మాత్రమే. అది అసంభవం. వ్యవసాయ పనులు%-% నాట్లు, కోతలు, నూర్పిళ్లు%-% ముమ్మరంగా ఉన్న రోజుల్లో ఈ కొత్త పథకం అమలును నిలిపివేస్తారు. ఈ సేద్య కార్యకలాపాలు ముమ్మరంగా ఉన్న దినాలను ముందుగా నోటిఫై చేస్తారు. మొత్తం మీద వ్యవసాయ పనులు ముమ్మరంగా ఉండే రోజులు 60గా ఉంటాయని కొత్త చట్టం నిర్మాతలు పరిగణిస్తున్నారు. నిరుద్యోగ భృతిగా, నోటిఫై చేసిన వేతనంలో 25శాతం మాత్రమే ఇస్తారు. పైగా ఇందుకు అనేక షరతులు విధించారు. ముఖ్యంగా సంబంధిత రాష్ట్ర ఆర్థిక సత్తువ ఆధారంగా నిరుద్యోగ భృతి చెల్లింపు ఉంటుంది.

## సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

మొదటి పేజీ తరువాయి

పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజాతో కలిసి తోట్లవల్లూరు గ్రామంలోని రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోత కోసి కుప్ప నూర్పుడి చేస్తున్న రైతులు.... కల్లాల్లో ధాన్యం ఆరబోసిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతు సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. రైతుకు మేలు జరగాలని కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటామని.. అవి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎప్పటికప్పుడు రైతాంగ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. రికార్డు స్థాయిలో కృష్ణా జిల్లాలో మొట్టమొదటిసారి 11 ట్రైన్లు పెట్టి ధాన్యం ఇతర జిల్లాలకు తరలించారని తెలిపారు. జిల్లాలో మిల్లుల సామర్థ్యం తక్కువగా ఉండడంతో రాష్ట్రంలో 106 మిల్లుల నిర్వాహకులు కృష్ణాజిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేలా వేసులుబాటు కల్పించామని చెప్పారు. భారీ ఎత్తున జరిగిన ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని రైతాంగాన్ని వివరించాలని ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ధాన్యం రైతులు ప్రభుత్వానికి అమ్మితే కనీస మద్దతు ధర తప్పక అందుతుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలులో రైతుకు సహాయంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని అన్నారు. 24 గంటల్లోపే విక్రయించిన ధాన్యం నగదును రైతు ఖాతాలో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రజలకు మరో రెండేళ్లు కష్టాలు తప్పవు:

మొదటి పేజీ తరువాయి

రైతులకు దుకాణాలలో యూరియా ఇవ్వలేని ప్రభుత్వం.. యాప్‌లో ఇస్తానంటోందని మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కార్ చేతగానితనానికి 'యూరియా యాప్' ఒక నిదర్శనమని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఎప్పుడూ ఎరువుల కోసం రైతులు క్యూలో నిల్చోవాల్సిన పరిస్థితి రాలేదన్నారు. కాంగ్రెస్‌కు 66శాతం సర్పంచి స్థానాలు నిజమైతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్, భాజపా రెండు పడవలపై ప్రయాణిస్తున్నారని, ఆ రెండు పార్టీలు పూర్తి అవగాహనతో పనిచేస్తున్నాయని కేటీఆర్ విమర్శించారు.

## వారిని హెచ్చరిస్తున్నా..

మొదటి పేజీ తరువాయి

2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో సాగుతున్నట్లు వివరించారు."ప్రాజెక్టు ఎందుకు ఆలస్యమవుతుందంటూ వైకాపా నేతలు ఆరోపణలు చేస్తున్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడూ బెదిరింపులకు భయపడలేదు. దౌర్జన్యాలకు దిగుతూ మళ్లీ వస్తామంటూ దిగజారి మాట్లాడుతున్నారు. రెండు రోజులు కిరాయి గూండాలు, రౌడీల వివరాలు ఆరా తీస్తే పరిస్థితి తెలుస్తుంది. రౌడీలపై రాజకీయ నిర్ణయం తీసుకుంటే మళ్లీ ఇలాంటి మాటలు రావు. ఆరోపణలు చేసేవారిని హెచ్చరిస్తున్నా.. రాజకీయ నిర్ణయం వరకూ తీసుకెళ్లొద్దు. అధికారం ఉన్నా.. లేకపోయినా.. పవన్ ఎప్పుడూ పవన్‌లానే ఉంటాడు. వైకాపా రౌడీలకు యోగి ఆదిత్యనాథ్ వంటి ట్రీట్‌మెంట్ ఇవ్వాలి" అని పవన్ కల్యాణ్ మండిపడ్డారు.

## 21న కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ కీలక సమావేశం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ కానుంది. పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నేతలు సమావేశం కానున్నారు. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు. నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల అంశంపై పోరుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఈ సమావేశంలో వీటిపై కేసీఆర్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం.

## 74% సమస్యల పరిష్కారం.. గొప్ప విజయం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ప్రజావాణి వంటి కార్యక్రమం దేశంలో ఎక్కడా అమలు కావడం లేదని.. దీనికి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 74 శాతం పరిష్కారం కావడం గొప్ప విజయమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణి రెండో వార్షికోత్సవ సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాలన ప్రజల కోసమేనని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం ప్రజావాణి ప్రారంభం అని ఉప ముఖ్యమంత్రి భట్టి వివరించారు. ప్రజల సమస్యలు విని.. పరిష్కరించడానికి వారానికి రెండు రోజులు (ప్రతి మంగళ, శుక్రవారాలు) క్రమం తప్పకుండా దరఖాస్తులు తీసుకుంటున్నామన్నారు. వాటిలో 74% సమస్యలు పరిష్కారమైనట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను నిబద్ధతతో పరిశీలించి సమస్యలను పరిష్కరించడానికి ఉద్యోగులు ప్రయత్నం చేయకపోతే ఈ స్థాయిలో విజయం సాధ్యం కాదన్నారు. పెండింగులో ఉన్న మిగిలిన అంశాలనూ పరిష్కరించే అవకాశం ఉందన్నారు. సుపరిపాలనా కేంద్రం సహకారంతో దీనికోసం రాష్ట్ర, జిల్లా స్థాయుల్లో దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు. గతంలో పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించి ప్రజల కోసం కనీసం ప్రజాభవన్ గేట్లు తెరవని వారు కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని మొక్కుబడిగా నిర్వహిస్తున్నామని ఇప్పుడు విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుందని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజావాణి విజయగాథలు వింటుంటే సిబ్బంది ఎంత చిత్తశుద్ధితో పని చేస్తున్నారో వివరించి అభినందించేందుకే తాను ఈ సమావేశానికి వచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర సంస్థలు, వ్యవస్థలు ప్రజల కోసం ఉపయోగపడాలనేదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు ఏమాత్రం భయం లేకుండా వచ్చి.. వారి సమస్యలు చెప్పుకొనేందుకు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని ఆశీర్వదిస్తే వాటి పరిష్కారంలో మరింత ముందుకు వెళతామని భట్టి పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు స్పందించి పరిష్కరించడంలో ప్రభుత్వ శాఖల్లో గృహనిర్మాణశాఖ మొదటి స్థానంలో నిలిచింది. ఇందుకు కృషి చేసిన ఆ శాఖ ఎండీ గౌతమ్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రజావాణి నోడల్ అధికారిణి దివ్యా దేవరాజన్‌లు శుక్రవారం అభినందించి సర్టిఫికెట్ అందజేశారు.

## స్పైస్‌జెట్ ప్రయాణికుడిపై.. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ దాడి..!

మొదటి పేజీ తరువాయి

పైలట్‌ను విధుల నుంచి తొలగించినట్లు ప్రకటించింది. దిల్లీ విమానాశ్రయంలోని టెర్మినల్ 1లో ఈ ఘటన జరిగింది.

అంకిత్ పోస్టు ప్రకారం.. 'నాలుగు నెలల కుమార్తెతో సహా కుటుంబంతో కలిసి స్పైస్‌జెట్ (%ూజూఅఎవజీవ్%) విమానంలో ప్రయాణించేందుకు దిల్లీ ఎయిర్‌పోర్టుకు వచ్చాం. సిబ్బంది ఉపయోగించే సెక్యూరిటీ చెక్-ఇన్ లైన్‌లో వెళ్లాలని నాకు అక్కడున్నవారు సూచించారు. ఈ క్రమంలో తాము ఉన్న క్యూలోకి కొందరు మధ్యలో దూరిపోవడంతో.. వారిని ప్రశ్నించాను. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ వీరేందర్ కూడా అలాగే చేయడంతో.. అతడిని కూడా ప్రశ్నించా. ఈ క్రమంలో అతడు నాపై దుర్భాషలాడాడు. అనంతరం మా మధ్య వాగ్వాదం జరిగింది. సంయమనం కోల్పోయిన పైలట్ నాపై భౌతిక దాడికి పాల్పడ్డాడు' అని ఆరోపించారు. ఈ పోస్టుకు తన ముఖంపై రక్తపు మరకలతో ఉన్న ఫోటోను కూడా అంకిత్ పంచుకున్నారు. పైలట్ చొక్కాపై ఉన్న రక్తపు మరకలు కూడా తనవేనని వెల్లడించాడు. తన ఏడేళ్ల కుమార్తె ఈ ఘటనతో చాలా భయపడిందని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ఘటన ఇక్కడితో వదిలేసేలా ఓ లేఖ రాయాలంటూ తనపై ఒత్తిడి తెచ్చారన్నారు. దీనికి దిల్లీ పోలీసులను ట్యాగ్ చేశారు.

కీడు చేశానన్న భావన అపరాధ భావోద్వేగానికి హేతువు

ఇక, ఈ ఘటనపై ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ స్పందించింది. పైలట్ విచక్షణారహిత ప్రవర్తనను ఖండిస్తున్నట్లు తెలిపింది. సంబంధిత ఉద్యోగిని తక్షణమే విధుల నుంచి తొలగించినట్లు వెల్లడించింది. ఈ ఘటనపై దర్యాప్తు అనంతరం అతడిపై తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. తమ సంస్థ ఉద్యోగులు ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా ఉండేలా చూసేందుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది.

## శక్తిమంతమైన దేశమైనా సరే..

మొదటి పేజీ తరువాయి

శక్తిమంతమైన దేశమైనా సరే తన ఇష్టాలను ఇతరులపై రుద్దడం సరికాదని విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ స్పష్టం చేశారు. ప్రపంచీకరణ మన ఆలోచన, పనివిధానాల్లో ఎన్నో మార్పులు తీసుకువచ్చిందని అన్నారు . శనివారం మహారాష్ట్ర పుణెలోని సింబయోసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్సిటీ)లో జరిగిన స్నాతకోత్సవంలో కేంద్రమంత్రి మాట్లాడారు.

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ వ్యవస్థల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, అనేక అధికార కేంద్రాలు ఉద్భవించాయని మంత్రి పేర్కొన్నారు. "అధికారం అనేదానికి ఎన్నో అర్థాలు ఉంటాయి. వాణిజ్యం, మిలిటరీ, ఇంధనం, సాంకేతికత, ప్రతిభ ఆధారంగా ఇవి మారుతుంటాయి. ఈ అధికారం ఏ ఒక్కదేశానికి పరిమితం కాదు. ఈ విషయాన్ని గ్లోబల్ పవర్స్ గుర్తించాల్సిన అవసరం ఉంది. ఎంత శక్తిమంతమైన దేశమైనా సరే.. తన ఇష్టాలను ఇతరులపై రుద్దలేదు. అంతేకాకుండా ప్రపంచ దేశాల మధ్య సహజమైన పోటీ ఉంది." అని మంత్రి పేర్కొన్నారు. ఇక భారత్ వంటి పెద్ద ఆర్థిక వ్యవస్థలు తయారీ రంగంలో దూసుకువెళ్లాల్సిన ఆవశ్యకతను గుర్తుచేశారు.

ఇదిలా ఉంటే.. ప్రస్తుతం భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఇరు పక్షాల మధ్య చర్చలు జరుగుతుండగానే భారత వస్తువులపై టారిఫ్‌ను రెట్టింపు చేసి 50 శాతానికి ట్రంప్ చేర్చిన సంగతి తెలిసిందే. అమెరికా నుంచి వచ్చే వ్యవసాయ దిగుమతులపై భారత్ పన్నులు తగ్గించాలని అగ్రరాజ్యం కోరుతోంది. అందుకు ఇండియా ఒప్పుకోవడం లేదు. ఆ నేపథ్యంలోనే టారిఫ్‌లను ట్రంప్ ఆయుధంగా వాడుకుంటున్నారు.

## 2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఎపి

రీసైకిల్ ఏకానమి సృష్టించామని.. అందరి ఆరోగ్యం కోసం ఈ పని చేస్తున్నట్లు తెలిపారు. సాలిడ్ వేస్ట్ ను కంపోస్ట్ యూరియాగా మారుస్తున్నారని దీని వల్ల రైతులకు దిగుబడి పెరుగుతోందన్నారు. పారిశుద్ధ్య కార్మికులే నిజమైన సైనికులని చెప్పుకొచ్చారు. గ్రామిణ ప్రాంతాల్లో కిచెన్ గాడ్గన్స్‌కు రూ.5లక్షలు సాయం అందిస్తామన్నారు చంద్రబాబు. వేస్ట్ ఎనర్జీ ఎలాంట్‌తో రోజు వెయ్యి టన్నుల చెత్త సేకరించి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు. అక్టోబర్ 2 తర్వాత రాష్ట్రంలో సింగల్ యూస్ ఎలాస్టిక్ ఉండకూడదన్నారు. ఏ ఆఫీస్‌కు వెళ్లకుండా మొబైల్ ద్వారానే సేవలు పొందే అవకాశం తెస్తున్నామని చెప్పారు. 'నాది ఉడుంపట్టు.. వదిలి పెట్టేది లేదు' అని తేల్చి చెప్పారు. స్వచ్ఛాంధ్రలో అనకాపల్లి 13వ స్థానంలో ఉందన్న సీఎం.. ఇంకా మెరుగుపడాలని సూచించారు. అనకాపల్లి పరిశ్రమల హబ్‌గా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. జిల్లాలో మొదటి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ ను 90 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అరకు కాఫీ కోసం ఆనంద్ మహేంద్ర ట్వీట్ చేశారని పేర్కొన్నారు. అనకాపల్లిలో ఆర్గానిక్ బెల్లం చేసి ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా ముందుకెళ్లాలని సూచించారు. రెండు నెలల్లో పోలవరంనీళ్లు అనకాపల్లికి వస్తాయన్నారు. గోదావరి నీళ్లు వంశధారకు అనుసంధానం చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి పూర్వోదయ కింద కేంద్రాన్ని సహాయం కోరినట్లు చెప్పారు. ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోందన్నారు సీఎం. త్వరలో అనకాపల్లి జిల్లాలో ఆర్సీలార్ మిట్టల్‌తో స్టీల్ సిటీ ఏర్పడుతుందని వెల్లడించారు. అల్యూమినియం సిటీ కూడా సిద్ధం చేస్తున్నామన్నారు. మెడికల్ కాలేజ్‌లకు పీపీపీ కింద ఇచ్చామన్న సీఎం.. గతంలోనూ 104, 108లు ప్రైవేట్‌కే ఇచ్చారు కదా? ప్రశ్నించారు. రుషికొండను గుండు కొట్టారని విమర్శించారు. రుషికొండకు రూ.500 కోట్లు ఖర్చు చేశారని.. ఆ సొమ్ములతో మెడికల్ కాలేజ్ కట్టొచ్చన్నారు. వైసీపీ హయాంలో ఏజెన్సీని గంజాయి వనంగా మారిస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చి కాఫీవనంగా మార్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## 'బీఐఈఏపీ'కి ఎన్‌సీవీఈటీ గుర్తింపు రాష్ట్రానికి గర్వకారణం: మంత్రి లోకేశ్

మొదటి పేజీ తరువాయి

అమరావతి: రాష్ట్రంలోని 'బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్' .. ఎన్‌సీవీఈటీ (నేషనల్ కౌన్సిల్ ఫర్ వొకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్) నుంచి గుర్తింపు పొందడం రాష్ట్రానికి గర్వకారణమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. దేశంలోనే తొలిసారి ఒక స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డుకు ఎన్‌సీవీఈటీ గుర్తింపు లభించడం విశేషమని తెలిపారు. దీంతో వృత్తి నైపుణ్యాలకు జాతీయ స్థాయిలో సర్టిఫికేషన్ అందించే అవకాశం కలుగుతుందని వెల్లడించారు. తొలి దశలో సెరికల్చర్ టెక్నీషియన్ అర్హతకు అనుమతి లభించిందన్నారు. ఇది యువత భవిష్యత్‌కు, ఉద్యోగ అవకాశాలకు దారి తీస్తుందని వ్యాఖ్యానించారు. విద్యతో పాటు నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇచ్చే పాలన దిశగా ఇది కీలక ముందడుగు అని వివరించారు.

# ఎల్బీ స్టేడియంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**– ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ఇతర మతాలను కించపరిచేలా మాట్లాడితే శిక్షించే విధంగా చట్టం తెస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. సమాజంలో ఎవరి మతాన్ని వారు ఆచరిస్తూనే ఇతర మతాలను గౌరవించుకుంటూ శాంతిని కాపాడుకోవలసిన అవసరం ఉందని, ఇతర మతాలను కించపరిచే వారిని శిక్షించే విధంగా వచ్చే శాసనసభ సమావేశాల్లో చట్టం చేస్తామని అన్నారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులతో పాటు క్రిస్టియన్ పెద్దల సమక్షంలో కేక్ కట్ చేశారు. క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు ముఖ్యమంత్రి క్రిస్మస్ శుభాకాంక్షలు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మత ప్రాతిపదికన దాడులకు పాల్పడితే ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు. అలాంటి ఘటనలను ప్రభుత్వం కఠినంగా అణిచివేసిందని, అన్ని మతాలకు సమాన హక్కును స్వేచ్ఛను కల్పిస్తామని అన్నారు. "శాంతిని ఇవ్వాలి, ప్రేమను పంచాలన్న ఏసు ప్రభువు ఇచ్చిన గొప్ప సందేశం స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఏసు ప్రభువు స్ఫూర్తితో తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలకు శాంతిని, సంక్షేమ కార్యక్రమాలను అందిస్తోంది. మానవ సేవయే మాధవ సేవ అని భావించి ప్రేమను పంచాలని, శాంతిని పెంచాలని ఏసు క్రీస్తు చాటారు. ఏసు క్రీస్తు జన్మించిన డిసెంబర్ నెల ప్రభువు ఆరాధకులకు మాత్రమే కాదు. తెలంగాణ ప్రజలకు, కాంగ్రెస్‌కు కూడా ఒక మిరకిల్ (అద్భుతమైన) మాసం. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుకూలంగా ప్రకటన వెలువడటమే కాకుండా ప్రజా ప్రభుత్వం ఏర్పడింది కూడా డిసెంబర్ నేలలోనే. ఎవరెన్ని విధాలుగా ఇబ్బందులు పెట్టినా, దుష్ప్రచారం చేసినా రాష్ట్రంలో శాంతిని కాపాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా నిరుపేదలకు సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నాం.



క్రిస్టియన్ మిషనరీలు విద్య, వైద్యం ప్రాధాన్యతను గుర్తించి పేదలకు ఎంతో అంకిత భావంతో, ప్రభుత్వంతో పోటీ పడి పేదలకు ఉదాత్తమైన సేవలు అందిస్తున్నాయి. మైనారిటీలకు ప్రభుత్వం అందించే సంక్షేమం, అభివృద్ధి ఎవరి దయ కాదు. అది వారి హక్కు. ఆ హక్కులను కాపాడటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. క్రిస్టియన్, ముస్లిం మైనారిటీల స్మశాన వాటికల సమస్యను పరిష్కరిస్తాం. ఊరికి కొంత దూరమైనప్పటికీ స్మశాన వాటికలను ఏర్పాటు చేస్తాం. నూతన సంవత్సరం గొప్ప మార్పును తీసుకురావాలి. తెలంగాణ రైజింగ్ 2047 తో నిర్దేశించుకుని లక్ష్యాలను సాధించడానికి, అందుకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళతాం. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణను దేశంలోనే రోల్ మాడల్‌గా నెంబర్ వన్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్య సాధనకు మీరందరూ ఆశీర్వాదం అందించాలి.." అని ముఖ్యమంత్రి కోరారు. ఈ క్రిస్మస్ ఉత్సవాల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , మహమ్మద్ అజారుద్దీన్ , వాకిటి శ్రీహరి , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు, క్రిస్టియన్ మత పెద్దలు పాల్గొన్నారు.

# నేడు సంగారెడ్డి కు మాజీ మంత్రి హరీష్ రావు పర్యటన

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21



ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు ,వార్డు మెంబర్ లుగా గెలుపొందిన వారికి మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతుల మీదుగా సంగారెడ్డి పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో సన్మాన కార్యక్రమం. సన్మాన కార్యక్రమానికి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు రావాల్సిందిగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు.

# రోజు వారీ సంత తో వాహనదారులకు ఇక్కట్లు..

**-అధికారులకు విన్నవించిన పట్టించుకోలేని దుస్థితి..**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21

పోతంగల్ మండల కేంద్రంలో రోజూ నిర్వహిస్తున్న సంతతో కాకుండా కొత్తగా ఏర్పడిన సంతతో వాహనా దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోతంగల్ బస్టాండ్ బసవేశ్వర చౌరస్తా వద్ద వ్యాపారస్తులు తోపుడు బండ్లపై కొత్తగా అమ్మకాలు కొనసాగిస్తున్నారు. దీంతో అటుగా వెళ్ళే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదురొంటున్నామని, స్థానికులు అధికారులకు ఎన్ని సార్లు చెబుతున్నా పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.





# దూల్మిట్ట గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్ ను సత్కరించిన దివ్యాంగులు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

తెలంగాణ వికలాంగుల వేదిక సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు శనివారం దూల్మిట్ట గ్రామానికి వెళ్లి ఇటీవలే జరిగిన ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ గునుకుల లీల,ఉప సర్పంచ్ తుషాలపురం రాజు,3వవార్డ్ మెంబర్ మన్నె కవిత లను దివ్యాంగులు కలిసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం టీవీవి సంఘం సిద్దిపేటజిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్ ఆధ్వర్యంలో జరగగా వారు మాట్లాడుతూ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్ కు అభినందనలు తెలిపారు.అలాగే గ్రామ



సర్పంచ్ పదవి బాధ్యతలు తీసుకొని అన్ని పనులతో పాటుగా పేద బడుగు బలహీన వర్గానికి చెందిన కుటుంబాలకు అలాగే వృద్ధులకు వికలాంగులకు ప్రభుత్వ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని,అలాగే పేదవారికి తమ సొంత నిధులతో ఆర్థిక సహాయాలు చేయాలని సర్పంచ్ ను కోరారు.అలాగే ఆ గ్రామ దివ్యాంగుడు తల్లిదండ్రులు లేని నిరుపేద కుటుంబీకుడు తమ్మడి రాజు కు ఇందిరమ్మ ఇళ్లు సాంక్షన్ చేయాలని వార్డు మెంబర్ ని,అలాగే బ్రతుకుదెరువుకు కిరాణం షాప్ ను ఏర్పాటుచేసి ఆదుకోవాలని సర్పంచ్,ఉపసర్పంచ్ లను వేడుకున్నారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఒక బాధ్యతగా తీసుకొని షాపును ఏర్పాటు చేస్తామని,ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల వేదిక సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మేకల సమ్మయ్య,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొట్ల సుమతి,సిద్దిపేట జిల్లా గౌరవాధ్యక్షులు పర్వతం మల్లయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్,సభ్యులు వేచరేణి బిల్లం భూమయ్య,విహెచ్పిఎస్ సంఘం సీనియర్ నాయకులు మోటం గణేష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వాంకిడి పోలీస్ స్టేషన్ అకస్మాక తనిఖీలు చేసిన ఎస్పీ నీతిక పంత్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21

వాంకిడి మండల పోలీస్ స్టేషన్ ను శనివారం ఎస్పీ నీతిక పంత్ అకస్మాక తనిఖీలు చేశారు. పోలీసులతో పరేడ్ నిర్వహించి వారి విధి విధాలు తదితరులు అంశాలు అడిగి తెలుసుకున్నారు విధులను క్రమశిక్షణతో నిర్వహిస్తూ ప్రజల్లో మమేకమై నేరాలు నివారణకు కృషి చేయాలన్నారు గ్రామ పోలీసు వ్యవస్థను పటిష్టంగా చేస్తూ గ్రామ ప్రజలకు పోలీసులు చట్టాలపై అవగాహన కల్పించారు సూచించారు. పోలీస్ స్టేషన్లోని రికార్డును పరిశీలించారు. ఎస్సై మహేందర్ కూడా ఉన్నారు




# వార్డు మెంబర్ గా గెలుపొందిన దివ్యాంగ అభ్యర్థికి ఘన సన్మానం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కొత్తదొమ్మాట గ్రామానికి చెందిన దివ్యాంగుడు,తెలంగాణ వికలాంగుల వేదిక సంఘం గ్రామ ఉపాధ్యక్షుడు తాండ్ర సత్తయ్య ఎనిమిదవ వార్డుకు నామినేషన్ వేసి పోటీలో ఎవరి సపోర్టు లేకుండా ఒక్కరే నీతి నిజాయితీగా నిలబడి



అత్యధిక మెజారిటీతో గెలుపొందగా తెలంగాణ వికలాంగుల వేదిక సంఘం దివ్యాంగులు శనివారం గ్రామానికి వెళ్లి శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేసి స్వీట్లు పంచారు.అనంతరం వారు మాట్లాడుతూ టీవీవి సంఘం గ్రామ ఉపాధ్యక్షుడు సత్తయ్య అత్యధిక మెజారిటీతో గెలుపొందడం తమకు గర్వంగా ఉందని,గెలిపించిన ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతున్నామని,అలాగే ప్రతి ఊర్లో దివ్యాంగులకు రాజకీయాల్లో అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు

# సర్పంచ్ ను సన్మానించిన సందీప్ రెడ్డి

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సలాక్పూర్ గ్రామం సర్పంచ్ గా మౌనిక అనిల్ కుమార్ ఎన్నికయ్యారు..ఈ సందర్భంగా సామాజిక సేవకులు చేతిరెడ్డి సందీప్ రెడ్డి మౌనిక అనిల్ కుమార్ ను ఆహ్వానించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు



అధిరోహించారు అని సందీప్ రెడ్డి ఆకాంక్షించారు. సందీప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి అక్రమాలకు, అవినీతికి తావు లేకుండా పారదర్శకమైన పాలను అందించాలని సర్పంచ్ కి సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కొండగట్టు ఆంజనేయస్వామి గుడి ముందు దీక్ష

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21

మల్యాల మండలం కొండగట్టు గుట్ట పైన భూములన్ని అంజనేయ స్వామికే చెందాలని ఈరోజు కొండగట్టులో గుడిముందు దీక్షకు కూర్చోవడం జరిగింది.భూముల వివాదం వెంటనే పరిష్కరించాలి.అటవీ శాఖ అధికారులు తమ నిర?యాన్ని మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ గండ్ల లక్ష్మీనారాయణ. రాజయ్య.రాష్ట్ర గోశాల పరిరక్షణ సమితి సభ్యుడు మరియు తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా ఎన్నికైన బిజెపి సర్పంచులు వార్డ్ మెంబర్ల కు సన్మానం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21 గంభీరావుపేట మండల రిపోర్టర్

గంభీరావుపేట మండలంలోని భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల్లో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ వార్డ్ మెంబర్లను పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ గంభీరావుపేట స్థానిక సంస్థల ఇంచార్జ్ ఆడెపు రవీందర్ మరియు నాగుల శ్రీనివాస్ శ్రీనివాస చారి సన్మానించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవస్థాని కృష్ణ పత్తి స్వామి రాజ్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ సీనియర్ నాయకులు బోయ లక్ష్మణ్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు వాజీదు హుస్సేన్ రాజిరెడ్డి చంద్రం యాదవ్ ఎల్లం కిషన్ రావు బండ దేవయ్య శ్రావణ్ యాదవ్ కృష్ణ కాంత్ యాదవ్ మరియు కొత్తగా ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు సీనియర్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మున్నూరు కాపు వార్డు సభ్యుల కు సన్మానం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21 గంభీరావుపేట మండల రిపోర్టర్



2వ వార్డు చిలుక ప్రశాంత్ 6వ వార్డు నేతికుంట వరలక్ష్మి 9వ వార్డు అక్కపెల్లి శిరీష 10వ వార్డు అక్కపెల్లి లత గార్లను ఆదర్శ మున్నూరుకాపు యువజన సంఘం అధ్యక్షులు అక్కపెల్లి బాలయ్య అధ్యక్షతన సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దేశెట్టి రాజశేఖర్, కార్యదర్శి చిట్టెంపల్లి రాజు, యూత్ సభ్యులు పల్లె రాజు, సిరిపురం అంజయ్య, జిల్లల మహేందర్, అక్కపెల్లి నాగరాజు, పల్లె శ్రీనివాస్, మేళ్ల శ్రావణ్, చిట్టెంపల్లి బిక్షపతి పటేల్, గడ్డం బాలచందర్, గంద్యాడపు రాజు, పల్లె అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రమాణస్వీకార మహోత్సవ ఆహ్వానం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు సంబంధించిన గ్రామాలలో జరిగిన సర్పంచ్ ఎన్నికలలో సర్పంచులు,ఉపసర్పంచ్,వార్డు మెంబర్లు ఈరోజు ప్రమాణ స్వీకారానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ వేసింది.అందులో భాగంగా దాచారం గ్రామపంచాయతీ సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం10:25 నిమిషాలకు గెలిచిన అభ్యర్థులందరూ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఈ కార్యక్రమానికి చేతి రెడ్డి చెన్నారెడ్డి సర్పంచ్ అలాగే గెలుపొందిన వార్డు మెంబర్ అభ్యర్థులు ప్రమాణ స్వీకార మహోత్సవ ఆహ్వానాన్ని పంపుతూ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.గ్రామ ప్రజలు అత్యధికంగా పాల్గొని ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ చేతిరెడ్డి చిన్నారెడ్డి మరియు వార్డ్ మెంబర్లు ప్రజలను ప్రత్యేకంగా కోరారు.



# పెద్దారెడ్డిపేట్ లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21
ప్రజాసేవకు ప్రతీకగా నిలుస్తున్న పోలీస్ సతీష్ ఆధ్వర్యంలో పోలీస్ సంగప్ప ప్రథమ వర్ధంతి సందరరేగా సంగారెడ్డి స్టార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మరియు పుల్కల్ శ్రీధర్ హాస్పిటల్ డాక్టర్ యాదగిరి ఆధ్వర్యంలో పెద్దారెడ్డిపేట్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య స్పెషలిస్ట్ డాక్టర్ లచే ప్రజల కు అన్ని రకాల వ్యాధుల కు ఉచితంగా వైద్యం అందించారు. డాక్టర్ హిమ బిందు జనరల్ విజిషియన్. డాక్టర్ సూచరిత గైనాకిలిస్ట్, డాక్టర్ మహేందర్ కంటి చికిత్స,డాక్టర్ శంకర్ చౌహాన్ చర్మ వ్యాధులు. డాక్టర్ పరుశురాం ఆనంద్ జనరల్ ఫిజిషియన్ లచే రోగులకు వైద్యం అందించారు. పోలీస్ సతీష్ మాట్లాడుతూ పెద్దారెడ్డిపేట్ గ్రామ జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది.వైద్య శిబిరానికి వచ్చిన వారికి ఏలాంటి అసౌకర్యం కలగకుండా క్యాంపు కార్యాలయ ప్రతినిధులు ఏర్పాట్లు చేశారు. ఈ యొక్క ఉచిత వైద్య శిబిరంకు సింగూరు. రైపాడ్, మంతుర్. పెద్దారెడ్డిపేట్ గ్రామ ప్రజలు హాజరైన వారికి బీపీ, రక్త పరీక్షలు నిర్వహించారు. వారికి ఇంజక్షన్లు మరియు టాబ్లెట్స్ సిరప్ లో కూడా ఇచ్చామన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో రక్తదానం కూడా నిర్వహించామని అన్నారు. గ్రామ సర్పంచ్ కుమ్మరి అనుసుజ – లింగయ్య మాట్లాడుతూ పోలీస్ సంగప్ప ప్రథమ వర్ధంతి సందరరేగా నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం కు వివిధ గ్రామ ప్రజలు వచ్చి చూపించుకునందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.రాజకీయాలకతీతంగా ప్రజాసేవ లక్షంగా ప్రతి నెల నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. అనునిత్యం ప్రజల క్షేమం కోసం, సంక్షేమం కోసం క ృషి చేస్తున్న కుమ్మరి లింగయ్య ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.ఉచిత కంటి చికిత్స చేయించుకున్న వారు కంటి అద్దాలు ఉచితంగా అందిస్తామన్నారు. కంటి అద్దాలు ఇచ్చే రోజుల మా గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించలని చూస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమ్మరి అనసూయ లింగయ్య బసవంతరావు పాటిల్ ఎర్ర మల్లేశం మహేష్ బాబు సందీప్ కుమార్ గ్రామ ప్రజలు తదితరలు పాల్గొన్నారు.



# క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహా .

**తెలంగాణ నర్సింగ్ జేఏసీ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని కేక్ కట్ చేసిన హెల్త్ అండ్ సైన్స్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ**



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21
రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబాద్ లోని తన నివాసం లో తెలంగాణ నర్సింగ్ అద్వర్యం లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో పాల్గోన్నారు. వేడుకలలో భాగంగా క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రత్యేకంగా రూపొందించిన కేక్ ను మంత్రి కట్ చేశారు. ఏసుక్రీస్తు జన్మదినం ప్రేమ , ఐక్యత ను చాటే పండుగ అన్నారు. శాంతి , సేవాభావం , సహనం తో సమాజం లో ప్రజలందరూ జీవించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా తన సందేశం లో వెల్లడించారు.ఈ కార్యక్రమం లో ఛైర్మన్ సుజాత రాథోడ్ , అధ్యక్షులు శిరీష రాణి , సలహాదారులు నిర్మల , కోశాధికారిణి లక్ష్మి దేవి , కస్తూరి దేవి , కల్పన , శివ సాయి , విద్యాసాగర్ లు పాల్గోన్నారు .

# ఇంకా రెండేళ్లే కాంగ్రెస్ పాలన.. మరో మూడేళ్లు మన సర్పంచుల పాలన..

***– ఎన్నికలంటే రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందా..!***
***– మాజీ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు***




మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21
ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ జోరు కొనసాగించింది. ఈపల్లె సమర పోరులో బిఆర్ఎస్ అభ్యర్థులుగా గెలుపొందిన సర్పంచులకు శనివారం ఆందోల్ నియోజకవర్గ కేంద్రమైన జోగుపేట పట్టణ ఆవరణలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ప్రస్తుత, సిద్దిపేట ఎమ్మెల్యే ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు హాజరయ్యారు ఆందోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచులకు మాజీమంత్రి ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వారికి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందరరేగా మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ..ఏడాదిన్నర పాటు సర్పంచ్ ఎంపీటీసీ, జెడ్పిటిసి, కోఆపరేటివ్ ఎన్నికలు పెట్టడంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భయపడుతున్నాడని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఘాటు విమర్శించారు.సర్పంచ్ ఎన్నికలు పెట్టడంలో వెనుకంజ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే మంత్రి హరీష్ రావు విమర్శించారు.ప్రస్తుత ప్రభుత్వం మూడేళ్లు మాత్రమే ఉంటుంది.. ఆ తర్వాత మళ్లీ మన బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అని మాజీ మంత్రి ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. 15వ ఆర్థిక సంఘం 85% ఢిల్లీ నుంచి గల్లికి డైరెక్ట్ గా మీ సర్పంచ్ ఖాతాలో అభివ ృద్ధి మీ ఖాతాలో నేరుగా జమ కావడం జరుగుతుందన్నారు.మధ్యలో రాష్ట్ర ముఖ్యమ

# టీఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21
ఈరోజు జరిగిన పుల్కల్ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులుగా బి అశోక్ ప్రధాన కార్యదర్శిగా టి నరసింహ ఉపాధ్యక్షులుగా ఎన్ దేవేందర్ ,విజయలక్ష్మి కోశాధికారిగా సంతోష్ కార్యదర్శులు అరవింద్ కుమార్, శ్రీనివాస్ సత్యనారాయణ ,నరసింహులు ఇన్చార్జిగా చంద్రయ్య గార్లను





ఏకగ్రీవంగా కమిటీ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ సాయిలు గారు పరిశీలకులుగా మరియు జిల్లా కార్యదర్శి సుదర్శన్ గారు ఎన్నిక నిర్వాహకులుగా హాజరు కావడం జరిగింది నూతన కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు ఎన్నికల నిర్వహణ అధికారి అభినందించారు

# మహాత్మగాంధీ పేరును తొలగించడం పై నిరసన తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21
కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ,పేరును తొలగించే ఆలోచనలు ఉన్నారని రాహుల్ గాంధీ పిలుపుమేరకు ఏఐసిసి,టిపిసిసి,డిసిసి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అశ్వరావుపేట శాసనసభ సభ్యులు జారే ఆదినారాయణ,ఆదేశాల మేరకు మండల కేంద్రమైన దమ్మపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు నిరసన ర్యాలీలో పాల్గొంటూ మహాత్మా గాంధీ,కి పూలమాలవేసి నిరసన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ,వంటెద్దు పోకడ పోతున్నారని ఉపాధి హామీ పథకంలో గాంధీ. పేరును తీయాలని ఆలోచన చేస్తున్నారని ఇలా చేయడం వలన ప్రజలు త్వరలో మోడీ,కి తగు బుద్ధి చెబుతారని దేశం కోసం తను చేసిన పోరాటం మోడీ,గుర్తుంచుకోవాలని అలాగే పేరు తొలగించవద్దు నిధులను తగ్గించవద్దని గాంధీ,పేరును తీయడం కోసం కేంద్రం అనేక రకాలుగా ప్రయత్నం చేస్తుందని వాపోయారు ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల అధ్యక్షులు నూతనంగా గెలుపొందిన సర్పంచులు వార్డు మెంబర్లు కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు మరియు దమ్మపేట మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# బ్యాంక్ ఉద్యోగి సూసైడ్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21
బ్యాంక్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటన కామారెడ్డి జిల్లాలో జరిగింది. వివరాలు.. జహీరాబాద్ మం. గోవిందాపూర్కు చెందిన సంగమేశ్వర్ (36) బాన్సువాడలోని ఓ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్ గా పనిచేస్తున్నాడు. 18న డ్యూటీకి వెళ్తున్నట్లు చెప్పి వెళ్లిన సంగమేశ్వర్ అటవీలో ఉరేసుకున్నాడు. తన భర్త కొంత కాలంగా పని ఒత్తిడితో ఆందోళనకు గురవుతున్నాడని, అందుకే ఆత్మహత్య చేసుకున్నట్లు మ ృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది.



# మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**– రూ.5,000 ఆర్థిక సాయం**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21
గీసుకొండ గ్రామానికి చెందిన మంద ముత్తయ్య అనారోగ్యంతో ఇటీవల మ ృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందరరేగా ప్రజా సేవకులు, పేదల పెన్నిధిగా పేరొందిన అల్లం బాలకిషోర్ రెడ్డి తరఫున మ ృతుని కుటుంబానికి రూ.5,000 నగదు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సహాయాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజ్‌కుమార్, అల్లం మర్రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. మ ృతుడి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దౌడు బాబు, కోల కుమార స్వామీ, మేకల యాకుబ్, పొగాకు భిక్షపతి, దొనికేల రాములు, దౌడు సునీల్, దౌడు నర్సయ్య, రాగిరి రాజేందర్, దౌడు రాజు, కురిమిల్ల వేణు, ఎండీ షరీఫ్, దౌడు రాజేష్, పాకనాటి సురేష్, కోట ఐలయ్య, దౌడు ప్రకాశం, దౌడు భిక్షపతి, దౌడు రాంబాబు, పాకనాటి మధు, పసుల యుగంధర్, కోట నగేష్, మేకల బాబు, మేకల రాజు, కోట పర్శ, మేకల సుమన్, మేకల శ్రీను, పుల్లా భిక్షపతి, చాపర్తి రాజు, చాపర్తి వరుణ్, దౌడు రవి, మల్లేశం, మేకల అజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. మ ృతుని కుటుంబానికి ధైర్యం చెప్పి, కష్టసమయంలో అండగా నిలవడమే తమ లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.



# నూతన వడ్డెర సంఘం కార్యవర్గం ఎన్నిక

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21 ముస్తాబాద్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణంలో ఆదివారం రోజున వడ్డెర కార్యవర్గ ఎన్నిక జీకే వెంచర్ ఫంక్షన్ హాల్ లో వడ్డెర సంఘ అధ్యక్షులు ఓల్లెపు చందును, వడ్డెర సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందరరేగా ఓల్లెపు చందు మాట్లాడుతూ,వడ్డెర కులాన్ని ఎలన చేస్తూ చిన్న చూపు చూడడం సరికాదు , వడ్డెరలను రాజకీయంగా అన్ని రంగాలలో ముందుండాలని సూచించారు.వడ్డెర కులాలకు హక్కులు కల్పించాలని,వడ్డెర కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని రాజకీయంగా ముందుండేలా చూడాలని అన్నారు. మన వడ్డెరల ఐక్యతను చాటాలని అన్నారు. ఇక్కడ,ఉప అధ్యక్షుడు సూరనర్సయ్య,ప్రధానకార్యదర్శీ మొత్కూరి తిరుపతి,సేక్రటరీ ఒళ్ళేపుచిన్నకనుకయ్య,సలహదారు పెద్ద రంఘయ్య,కార్యదర్శి సూర పర్శరాములు,సోషల్ మీడియాసూర రాము,సూర రాజశేఖర్,ఒళ్ళేపు శ్రీనివాస్,ఒళ్ళేపు క ృష యూత్ అధ్యక్షులు,సూర రాజనార్స్,ఒళ్ళేపు దేవరాజు,ఒళ్ళేపు రమేష్, క్యాషియర్,ఒళ్ళేపు తిరుపతి, అందరి క్షమాపం లో ఎన్నుకోవడం జరిగింది.



## కారు జోరు.. కాంగ్రెస్ బేజారు : హరీశ్ రావు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21

మూడో విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కారు జోరుగా ఉంటే, కాంగ్రెస్ బేజారుగా మారిందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లిలోని ఓ గార్డెన్లో శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నుంచి గెలిపించే సర్పంచులు కూడా కాంగ్రెస్ ఖాతాలో సీఎం వేసుకున్నారని ఆరోపించారు.



రాబోయే రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం మాట్లాడుతూ.. పసలేని, తెలివి తక్కువ వాళ్ళు బీఆర్ఎస్‌తో బీజేపీకి పొత్తు ఉందని మాట్లాడుతారని మండిపడ్డారు. ఎవరితో బీజేపీ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ..



కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై అడిగితే తప్పేంటి ప్రశ్నించారు. గతంలో సోనియా గాంధీ ఆరోగ్య పరిస్థితిపై కూడా అడిగారని గుర్తుచేశారు. పసలేని వాళ్లు తమ మీద ఆరోపణలు చేస్తే జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.రాజకీయ విమర్శలు మాని ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని హితవుపలికారు. ఆదాయం వ్యక్తిగత అవసరాల కోసం జీహెచ్ఎంసీలో మునిసిపాలిటీలు , కార్పొరేషన్ల విలీనం చేశారని.. దీనిపై మొదటి నుంచి బీజేపీ అభ్యంతరం చెబుతోందన్నారు. గ్రామాల్లో గెలిచిన సర్పంచ్‌లను డబ్బు ఆశ , ఇతర అంశాలను సాకుగా చూపి కాంగ్రెస్‌లోకి రావాలని కోరుతున్నారని మండిపడ్డారు.గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం చేసేది ఏం ఉండదన్నారు. గ్రామంలోని ప్రతి అభివృద్ధికి కేంద్ర నిధులే ప్రధానమని స్పష్టం చేశారు. బీజేపీలో గెలిచిన సర్పంచ్‌లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల మీద అవగాహన ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## 23 ఏళ్లకే సర్పంచ్



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21

రాయికోడ్ మండలం సింగీతం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో BRS బలపరిచిన అభ్యర్థి కుసునూరు శ్రావణి నిరంజన్ సర్పంచ్ గా విజయం సాధించారు. సమీప ప్రత్యర్థిపై 27 ఓట్ల మెజారిటీతో గెలిచి పల్లె రాజకీయాల్లో కొత్త చరిత్ర సృష్టించారు. 23 ఏళ్ల వయసులోనే సర్పంచ్ పీఠాన్ని అధిరోహించి యువతకు స్పూర్తిగా నిలిచారు. డిగ్రీ పూర్తి చేసిన ఆమె ప్రజాసేవలో ముందడుగు వేశారు. పంచాయతీ సమగ్రాభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు.

## గీసుకొండలో మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21



టీఎంఎఫ్ ఆధ్వర్యంలో గీసుకొండ మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్షను జడ్పిహెచ్ఎస్ ధర్మారం పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మండల విద్యాధికారి వై. సాంబయ్య అధ్యక్షత వహించారు. ఇండియన్ బ్యాంక్ మేనేజర్ మంజువాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంజువాణి మాట్లాడుతూ, "గణితంలో మంచి ప్రతిభ సాధిస్తే భవిష్యత్తులో ట్రిపుల్ ఐటీ, ఇంజనీరింగ్, బ్యాంకింగ్ వంటి రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు" అని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ ప్రతిభ పరీక్షలో మండలంలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలల నుంచి ముగ్గురు చొప్పున విద్యార్థులు పాల్గొన్నారు. ఫలితాలలో జడ్పిహెచ్ఎస్ ధర్మారం పాఠశాల విద్యార్థినిలు ఆర్. అనన్య, టి. మోక్షితలు మొదటి స్థానం సాధించగా, జడ్పిహెచ్ఎస్ గంగాదేవిపల్లి విద్యార్థిని డి. వైషవి ద్వితీయ స్థానంలో నిలిచారు. గెలుపొందిన విద్యార్థినిలకు టీఎంఎఫ్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. కుమారస్వామి, జిల్లా కోశాధికారి శ్రీనివాసాచారి, గణిత ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# గీసుకొండ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో భద్రతా లోపాలు

### – ప్రమాదం ముంచుకొస్తున్నా పట్టించుకోని అధికారులు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21

వరంగల్ జిల్లా గీసుకొండ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్, ప్రాథమిక ఉన్నత పాఠశాల ఒకే ప్రాంగణంలో నడుస్తున్నాయి. వందలాది మంది విద్యార్థులు చదువుకుంటున్న ఈ పాఠశాలలో ప్రస్తుతం భద్రతా లోపాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల ఒక భారీ వాహనం స్కూల్ ముఖద్వారం వద్ద ఉన్న ఆర్చ్‌ను ఢీకొట్టింది. దీంతో ఆర్చ్ పూర్తిగా కూలకుండా ప్రమాదకరంగా వేలాడుతూ ఉంది. రోజూ అదే ద్వారం గుండా విద్యార్థులు స్కూల్‌కు రావడం, వెళ్లడం జరుగుతోంది. విరామ సమయాల్లో అదే ప్రాంతంలో పిల్లలు ఆడుకుంటున్నారు. ఆర్చ్ ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి ఉంది. ఎలాంటి ప్రమాదం జరిగినా ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని తల్లిదండ్రులు భయపడుతున్నారు. అలాగే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు స్కూల్ కాంపౌండ్ వాల్‌లోని రెండు చోట్ల పూర్తిగా కూలిపోయింది. దీంతో పాములు, పందులు, కుక్కలు వంటి జంతువులు స్కూల్ ప్రాంగణంలోకి వస్తున్నాయి. చిన్నారులు భయంతో తరగతి గదుల్లో కూర్చోలేని పరిస్థితి నెలకొంది. పిల్లలను స్కూల్‌కు పంపాలంటేనే తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు, సంబంధిత అధికారులకు లిఖితపూర్వకంగా తెలియజేశామని చెప్పారు. అయినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం



చేస్తున్నారు. "ప్రమాదం జరిగాకే చర్యలు తీసుకుంటారా?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆర్చ్ కూలి విద్యార్థికి గాయం జరిగితే లేదా ప్రాణనష్టం జరిగితే బాధ్యత ఎవరిది? అని నిలదీస్తున్నారు. కావున విద్యాశాఖ, ఇంజినీరింగ్, రెవెన్యూ అధికారులు వెంటనే స్కూల్‌ను పరిశీలించి ప్రమాదకరంగా ఉన్న ఆర్చ్‌ను తొలగించి కొత్తది నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అలాగే కూలిపోయిన కాంపౌండ్ వాల్‌ను వెంటనే నిర్మించి పాఠశాల ప్రాంగణాన్ని సురక్షితంగా మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది సాధారణ విజ్ఞప్తి కాదు వందలాది మంది విద్యార్థుల ప్రాణ భద్రతకు సంబంధించిన అత్యవసర సమస్య అని గ్రామ ప్రజలు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా? లేక ప్రమాదం జరిగిన తర్వాతే కదలిక ఉంటుందా? అనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి.

# లింగాలపల్లి గ్రామ ప్రజలకు అభినందనలు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21

లింగాలపల్లి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల ఆధ్వర్యంలో లింగాలపల్లి గ్రామంలో ఎన్నికలలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన లింగాలపల్లి గ్రామ ప్రజలకు అభినందనలు తెలియజేస్తూ విజయోత్సవ సభ పార్టీ జిల్లా నాయకురాలు తోడం దుర్గమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చేల రంగారెడ్డి, రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్యలు మాట్లాడుతూ ప్రధానంగా స్థానిక సంస్థ ఎన్నికలలో అధికార పార్టీ మందు,మాంసము, డబ్బులు, 3 పేరుతో ఓటర్లకు వెరచూపి అధికార, ప్రతిపక్ష పార్టీలు ఓటర్ల వద్దకు వచ్చారని




ప్రధానంగా అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి బెదిరింపులకు పాల్పడరాని అయినా ఈ ప్రాంతంలో లింగాలపల్లి గ్రామ ప్రజలు డబ్బు, మద్యం, మాంసానికి మోసపోకుండా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీని ఆదరించి అభిమానించి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో సర్పంచ్, వార్డు నెంబర్లను గెలిపించటం అభినందనీయమని అన్నారు గెలిచిన సర్పంచ్ వార్డు మెంబర్లు అత్యంత బాధ్యతతో ప్రజలకు సేవ చేయాల్సినటువంటి అవసరం ఉందని,అవినీతి అక్రమాలకు పాల్పడకుండా నిజాయితీతో పంచాయతీని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు పదవులు రావడం అంటే అలంకారం కాదని అది ఒక ప్రధానమైన బాధ్యతని ఆ బాధ్యతతో సక్రమంగా ప్రజలకు సేవ చేయవలసిన అవసరం ఉందని అప్పుడే ప్రజలు మనపై ఉంచిన బాధ్యతలను నెరవేర్చిన వారం ఆవుతామని అన్నారు కొందరు నాయకులు అధికార పార్టీలలో ఉంటేనే పంచాయతీకి నిధులు వస్తాయని అభివృద్ధి చెందుతుందని పంచాయతీకి నిధులు వస్తాయని మాయమాటలు చెబుతున్నారని ఇదంతా అధికారం కోసం అక్రమ సంపాదన కోసం ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారే దొంగ రాజకీయ నాయకులాడే నాటకమని అలాంటి మాయమాటలకు మోసపోకుండా ప్రజలకు సేవ చేయాల్సినటువంటి అవసరం ప్రజల మనపై పెట్టారని దాని ప్రతి ఒక్కరూ గుర్తించుకొని పనిచేయాలని అన్నారు ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు లింగాలపల్లి సర్పంచ్ ఊకే అప్పారావు ఉప సర్పంచ్ సోయం నాగేశ్వరావు వార్డ్ మెంబర్లు మరియు మండల నాయకులు కాకా రమేష్, చాప ముత్యాలరావు,కేసరి వెంకటేష్, బండి ఆదినారాయణ, తెల్లం నాగేష్, కోండ్రు లక్ష్మి, తామ రాముడు, కుంజ కాంతారావు, వాడ గిరి, సున్నం కృషా?రావు, సున్నం నారాయణ తదితరులు పాల్గొన్నారు

# నూతన ఉపాధి చట్టం రద్దు చేయాలి

### – వరంగల్‌లో ఎస్‌కేవైఎం ఆందోళన

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21

పార్లమెంటులో ఆమోదించిన నూతన ఉపాధి హామీ పథకం చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మార్చా (ఎస్‌కేవైఎం) ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చట్టం ప్రతులను దగ్ధం చేశారు. కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో హఠాత్తుగా ఈ బిల్లును ప్రవేశపెట్టిందని, ఇది గ్రామీణ పేదల ఉపాధి అవకాశాలను దెబ్బతీసేలా ఉందని ఎస్‌కేవైఎం నాయకులు ఆరోపించారు. ఉపాధి హామీ పథకంలోని పని దినాలను క్రమంగా తగ్గించాలనే కుట్రలో భాగంగానే ఈ నూతన చట్టం తీసుకొచ్చారని విమర్శించారు. ఇప్పటికే రైతు సంఘాలు సంవత్సరానికి 200 పని దినాలు కల్పించాలని డిమాండ్ చేస్తుంటే, ప్రభుత్వం 125 రోజులు ప్రకటించడం సైతం అమలు కావడం లేదని తెలిపారు. గతంలో కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం నిధులు కేటాయిస్తే, నూతన చట్టంలో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం భారం మోపుతోందని ఆందోళన వ్యక్తం



చేశారు. గతంలోనూ నిధుల మంజూరులో ఆలస్యం జరిగేదని, ఇకపై పరిస్థితి మరింత దిగజారుతుందన్నారు. ఈ చట్టం ద్వారా ఎన్‌డీఏ వ్యతిరేక రాష్ట్ర ప్రభుత్వాలపై కక్ష సాధించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా దాదాపు 40 కోట్లకు పైగా వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని, నూతన చట్టంతో ఉపాధి హక్కు బిక్షగా మారుతోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేసి సంవత్సరానికి 200 పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేరకపోతే రైతు సంఘాల ఆధ్వర్యంలో ఐక్య ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కేవైఎం జిల్లా కన్వీనర్లు సోమిడి శ్రీనివాస్, రాచర్ల బాలరాజు, ఓదెల రాజయ్యతో పాటు ఊరటి హంసల్‌రెడ్డి, బొల్లు ఎల్లయ్య, బొజ్జం కమలాకర్, యారా ఐలయ్య, జక్కుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ధ్యాన మహా యాగం

### – నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు న్యాయవాది సాయి కృష రెడ్డి

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్మాస్ పల్లి గ్రామంలో గల మహేశ్వర మహా పిరమిడ్ లో ఈనెల 21వ తేదీ నుండి 31 వ తేదీ వరకు 11 రోజులపాటు పి ఎస్ ఎస్ ఎమ్ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి ఆధ్వర్యంలోకొరకు ధ్యాన మహా యాగం నిర్వహిస్తున్నట్లు పి ఎస్ ఎస్ ఎమ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష? రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిరోజు 6 గంటల ధ్యానం, యోగులు స్వాములు, ఎత్తీశుల యొక్క ఆధ్యాత్మిక సందేశాలు, సీనియర్ పిరమిడ్ మాస్టర్ల అనుభవాలు, ధ్యాన, జ్ఞాన కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు అత్యదుతేంగా నిర్వహించడం జరుగుతుందని సాయి కృష? రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమానికి వచ్చే సమస్త ప్రజల సౌకర్యార్థం ఉచిత వసతి, ఉచిత అల్పాహారం, భోజనం, వసతి సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. 11 రోజులపాటు జరిగే ఈ ధ్యాన జ్ఞాన కార్యక్రమానికి ఆత్మీయ విశిష్ట అతిథిగా నందిపేట్ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ కేదార నంద స్వాముల వారు హాజరవుతారని, నిజామాబాద్ జిల్లా ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, లోక



కళ్యాణార్థం, సమాజ హితం కోసం జరుగుతున్న ఈ పత్రీజీ ధ్యానమహా యాగాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సమస్త ప్రజానీకాన్ని ఆహ్వానిస్తూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా పిఎస్ఎస్ఎమ్ ప్రధాన సలహాదారులు బొడ్డు దయానంద్, జిల్లా కమిటీ సభ్యులు మల్లారం సాయినాథ్, సబ్బాని సుదర్శన్ పిరమిడ్ మాస్టర్లు పాల్గొన్నారు.

# డిసెంబర్ 22 నుంచి మొబైల్ యాప్ ద్వారా రైతులకు యూరియా పంపిణీ

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21**

రైతులకు యూరియా సక్రమంగా అందించడంతో పాటు ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద రద్దీని తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం మొబైల్ యాప్ ద్వారా యూరియా పంపిణీ చేపట్టనున్నట్లు మండల వ్యవసాయ అధికారి పి. హరి ప్రసాద్ బాబు తెలిపారు. ఈ విధానం ఈ నెల డిసెంబర్ 22 (సోమవారం) నుంచి అమల్లోకి రానుందని చెప్పారు. ఈ నేపథ్యంలో గీసుగొండ మండలం కొనాయమాకుల రైతు వేదికలో రైతులు, డీలర్లు, విస్తరణ అధికారులకు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై అవగాహనా సమావేశం నిర్వహించారు. యాప్ ద్వారా యూరియా బుకింగ్, విక్రయ విధానంపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చారు. అధికారి వివరించినట్లు పట్టాదారు పాస్‌బుక్ ఉన్న రైతులు తమ పిపిబి నంబర్‌తో నేరుగా లాగిన్ కావచ్చు. పట్టా లేని రైతులు ఆధార్ కార్డు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఎరువులు తీసుకునేటప్పుడు ఆధార్ చూపడం తప్పనిసరి. కౌలు రైతులు భూ యజమాని పిపిబి నంబర్ నమోదు చేసి, యజమాని మొబైల్‌కు వచ్చే ఓటీపీ ద్వారా ధ ృవీకరణ పూర్తి చేయాలి. అనంతరం తమ ఆధార్ వివరాలు నమోదు చేసి యూరియా బుకింగ్ చేసుకోవచ్చు. సాగు విస్తీరం ఆధారంగా ఎరువుల పంపిణీ విడతలుగా ఉంటుందని తెలిపారు.

0–1 ఎకరం: ఒక విడతలో మొత్తం ఎరువులు 1–5 ఎకరాలు: రెండు విడతల్లో 5–20 ఎకరాలు: మూడు విడతల్లో 20 ఎకరాల పైగా: నాలుగు విడతల్లో

పంట విస్తీరా?న్ని బట్టి రైతుకు గరిష్ఠంగా ఎన్ని బస్తాలు అర్హతగా ఉన్నాయో (ఎలిజిబుల్ బ్యాగ్స్) యాప్ స్వయంగా లెక్కిస్తుందని చెప్పారు. ఒక విడత




ఎరువులు తీసుకున్న తర్వాత తదుపరి స్లాట్ బుకింగ్‌కు 15 రోజుల గ్యాప్ తప్పనిసరి అని, స్లాట్ బుక్ చేసిన 24 గంటల్లోపు డీలర్ వద్ద ఎరువులు తీసుకోకపోతే బుకింగ్ రద్దు అవుతుందని హెచ్చరించారు. డీలర్లు అప్రమత్తంగా ఉండి వాలంటీర్ల సహాయంతో రైతులకు యూరియా బుకింగ్ చేయించి సరఫరా సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. అలాగే మండల కేంద్రంలోని గ్రామ కార్యదర్శులు, జీపీఓలు యాప్‌పై అవగాహన కల్పించి రైతులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీఓ కృషవేణి, ఎంపీవో శ్రీనివాస్, ఎఈఓలు స్మిత, అఖిల, గీత, ప్రియాంక, డీలర్లు, రైతులు పాల్గొన్నారు. పి. హరి ప్రసాద్ బాబుమండల వ్యవసాయ అధికారి, గీసుగొండ

## VB-GRAM G బిల్లు ను వెంటనే ఉపసంహరించుకోవాలి.

**- ఎన్ఆర్ఇజిఎస్ పేరు మార్చడం అంటే పేదల పొట్ట కొట్టడమే.**
**- సిపిఎం ఆందోల్ డివిజన్ డిజిటల్ కార్యదర్శి డి విద్యాసాగర్.**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21**

2025 వామపక్షాల పోరాటంతో ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పథకాన్ని యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టింది ఈ పథకానికి కొర్రి లు పెడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలు మోసం చేస్తుందని తక్షణమే ఈ%జఎ-త్రీఘఎ న్త్ర% బిల్లును



ఉపసంహరించుకోవాలని సిపిఎం ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి విద్యాసాగర్ అన్నారు ఈ సందర్భంగా జోగిపేట హనుమాన్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి రక్షణ కల్పించి పేద ప్రజల ఆదుకోవలసిన కేంద్ర ప్రభుత్వం చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తూ పార్లమెంట్లో బిల్లు ప్రవేశ పెట్టడం పేదల నోటికాడు ముద్ద లాక్కోవడమేనని అన్నారు గతంలో పనికి అప్లై చేసుకున్న 15 రోజులకు పని కల్పించే విధంగా పని లేనిచో నిరుద్యోగ భ ృతి చెల్లించే విధంగా చట్టం ఉందని ఈ చట్టానికి తూర్పు పొడుస్తూ కాలువలు చెరువులు మరమ్మత్తుల పేరా జెసిపి ఇతర యంత్రాలను వాడుకోవచ్చని చెప్పడం చాలా దుర్మార్గం అని యంత్రాలు వాడడం అంటే కాంట్రాక్టర్ల జేబులు నింపడమే అని అన్నారు తక్షణమే పేదలకు నష్టపరిచే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని లేనిచో దేశవ్యాప్తంగా పోరాట ఉద ృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆందోల్ ఏరియా కమిటీ సభ్యులు ప్రభాకర్, శేఖర్ రాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు

## డోలాక్ కన్జర్లు గజ్జల డబ్బు తాళాలు, అందించిన ఓం ప్రకాష్ యాదవ్ అన్నకి అభినందనలు,

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21**

కొత్త సంవత్సరం లో, ని రుపేద అయ్యప్ప స్వాములకు, ఉచితంగా భజన చేయాలి



అన్న అనగానే వెంటనే స్పందించిన, కాచిగూడ, ఉద్యమకారులు బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , ఓం ప్రకాష్ యాదవ్,అన్న కి చెప్పగానే, అన్న వెంటనే స్పందిగించి డోలాక్ కంజార్లు గజ్జెల డప్పు తాళాలు ఇప్పించారు, వారికీ ఎల్లప్పుడు అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు కలగాలని కోరుకుంటు, ప్రతి సంవత్సరం అయ్యప్పలకు ఉచిత భజన కార్యక్రమాలు నిర్వహిస్తూ అంబర్పేట్ నియోజకవర్గంలో ఉన్న అన్ని దేవాలయాల్లో భజన చేస్తు, దర్శించుకుంటాము, శనివారం,సి పి ల్ వెంకటేశ్వర స్వామి టెంపుల్, ఆదివారం సెలవు, సోమవారం న్యూ పటేల్ నగర్ శివయ్య టెంపుల్, మంగళవారం, పటేల్ నగర్ ప్రసన్నంజనేయ టెంపుల్, బుధవారం, గురువాయూర్ అయ్యప్ప స్వామి టెంపుల్,గురువారం సాయిబాబా టెంపుల్, శుక్రవారం, కాచిగూడ శ్రీ క ృష? టెంపుల్,భజన కార్యక్రమాలు జరుగును, జనవరి మొదటి వారం నుండి భజనలు ప్రారంభం, ఈ కార్యక్రమాలు చెయ్యాలని చెప్పి నా వెంట ఉంటున్న, నవీన్ ముదిరాజ్, అశోక్ స్వామి, నవీన్ కుమార్ ( మున్నా స్వామి ) దేవానంద్, నర్సింహా గంగపుత్ర, మా యొక్క భజన టీమ్, మేము చేసే మంచి కార్యక్రమానికి నియోజకవర్గం లోని రాజకీయ పెద్దలు, మాకు మ్యూజిక్ ఇన్స్ట్రుమెంట్స్ ఇప్పించి మాకు సహకారస్తే ప్రతి యేటా చాలా మంది అయ్యప్పలకు ఫ్రీగా%% భజన చేసే అవకాశం మీరు కల్పిస్తారని కోరుకుంటు క ృతజ్ఞతలు
సింగర్,బోయ వెంకట రమణ
నవీన్ ముదిరాజ్ ప్రేమ్ నగర్

## జేత్వాన్ బుద్ధ విహార్ లో గాడ్గే బాబా, బీమా భాయ్ ల వర్ధంతి

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21**

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో శనివారం స్వఛ్ భారత్ పితామహుడు వాగ్గేయ కారుడు సంత్ గాడ్గే బాబా 69వ వర్ధంతి,అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తల్లి భీమ బాయ్ 139వ వర్ధంతి



కార్యక్రమాన్ని భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బుద్ధ వందన చేసి వారి గత స్మృతులను గుర్తు చేసుకొన్నారు.గాడ్గే బాబా తనంజీవితంలో స్వఛతే కు పెద్ద పీట వేయగా,భీమబాయి అంబేద్కర్ని చదివించడంలో చేసిన క ృషి నేటికి ఆదర్శమని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కర్ అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్,మహాత్మ జ్యోతి రావు పూలే ల తర్వాత గాడ్గే బాబా ను అభివరి?స్తారని ఆయన అన్నారు.గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్ లు మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తినీ భారత దేశానికి అందించిన భీమ బాయి నేటి తల్లులకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి రోషన్ ఉప్రే, ప్రతాప్,సమాజ అధ్యక్షులు శ్యామరావు లహుజీ దర్గే, రాజేశ్వర్ ఉప్రే,కోశాధికారి నాగ సేన్ ఉప్రే, మాలిసంఘం నాయకులు నానాజీ,దినేష్, అంబేద్కర్ సంఘం నాయకులు పెరుగు జయంత్ కుమార్ , విఠల్,రమేష్, బల్వంత్ ఉప్రే,అరుణ్,ప్రశాంత, పిప్పిరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## *రాష్ట్రీయ గోకుల్ మిషన్ పశుసంవర్ధక శాఖ గన్నవరం ద్వారా లభించే నిధుల తో ఉచిత పశు వైద్య శిబిరం వీరులపాడు మండలం జయంతి గ్రామం లో నిర్వహించిన పశుసంవర్ధక శాఖ అధికారులు*

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21**

ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం జయంతి గ్రామం లో ఉచిత పశు వైద్య శిబిరంలో గేదెలకు గరకోశ వ్యాధులకు చికిత్స చేయడం జరిగింది 48 గేదెలకు నట్టల నివారణ మందులు 150 గొర్రెలు మేకలకు నట్ట నివారణ మందులు పంపిణీ చేయడం



జరిగింది ఈ పశు వైద్య శిబిరంలో ఎన్టీఆర్ జిల్లా పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ . ఎం హనుమంతరావు రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా లభించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తగు సూచనలు సలహాలు చేశారు ఈ కార్యక్రమంలో నందిగామ డివిజన్ఉప సంచాలకులు డాక్టర్. మోసెస్ వెస్లీ సహాయ సంచాలకులు క ృష?మూర్తి తదితర పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గురువు మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడేపూరిమ

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21**



ములుగు జిల్లా ములుగు మండలం పత్తిపల్లి గ్రామంలో నివసిస్తున్న పోరిక నంద రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయులు శనివారం అనారోగ్యంతో మరణించగా వారి శిష్యుల్లో ఒకరైన ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడ్డపొరి?మ వారి పార్థివ దేహాన్ని చూసి చాలా దిగ్రారేతికి లోనైనారు వారి మరణం పట్ల వారి కుటుంబ సభ్యులు శోకసముద్రంలో ఉండడం చూసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడానికి వారి శిష్యులందరూ వచ్చి వారి అంతిమ సంస్కారాలలో పాల్గొనడం జరిగినది కుటుంబ సభ్యులకు ఓదార్పును తెలియజేసి వారి సేవలను గుర్తు చేసుకున్నారు వీరితోపాటు అపర? రమాదేవి రోజా సావిత్రి మొదలగు శిష్యులందరూ కూడా కడసారి వీడ్కోలులో పాల్గొన్నారు.

## అశ్వరావుపేట లో ఘనంగా జరిగిన పాస్టర్ ఫెలోషిప్ క్రిస్మస్ వేడుక

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21**

అశ్వరావుపేటలో ఘనంగా జరిగిన క్రిస్మస్ సంబరాలు ఏసుక్రీస్తు జన్మ వేడుకలు ఏసుక్రీస్తు పుట్టుక సర్వమానివాల రక్షణ కొరకు ప్రజలను మంచి మార్గంలో దైవ మార్గంలో నడిపించడానికి కారణజన్మునిగా ఈ లోకానికి వచ్చి అనేకమందికి మాదిరికరంగా జీవించాలని ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మనం దేవుని మీద ఆధారపడుతూ ఉన్నప్పుడు దేవుడు మన అవసరతలు తీరుస్తాడని క్రిస్మస్ సంబరాల్లో రెవ. బి ఎ జ్రా శాస్త్రి గ్రేస్ మందిర్ జీలుగుమిల్లి వాక్య సందేశాన్ని అందించారు దీనిలో భాగంగా గౌరవ అధ్యక్షులు వెలుగు జాకబ్ బాబు. ప్రెసిడెంట్ గుబ్బల సుజీవరావు. వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ ..జనరల్ సెక్రెటరీ కుంజ . కిరణ్ జాయింట్ సెక్రెటరీ రవిబాబు. ట్రెజరర్ జాషువా కమిటీ సభ్యులుగా పాల్గొన్నారు పాస్టర్లు అధిక సంఖ్యలోవారి కుటుంబాలతో ఈ వేడుకలో పాల్గొని సంతోషించారు ఈ కార్యక్రమం తదనంతరము ఎజ్రా శాస్త్రి పాస్టర్లకు వస్త్రాలు పంపిణీ చేశారు సేవకురాళ్లకు దోనేటి లావణ్య లత శివాజీ దంపతులు బట్టలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అందరూ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ క్రీస్తునాథుని సన్నిధిలో పండగలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి వక్తృత్వ పోటీలకు ఎంపికైన శ్రీ విద్యా హైస్కూల్ విద్యార్థులు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21**

ఎన్టీఆర్ జిల్లా జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా విజయవాడలోని బిషప్ అజరయ్య గర్ల్స్ హైస్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి వక్తృత్వపోటీలలో శ్రీ విద్యా హైస్కూల్ విద్యార్థులు ఎన్. సాత్వీక (ఇంగ్లీష్ మీడియంలో) ప్రథమ బహుమతి పీ. సాత్విక్ (తెలుగు




మీడియంలో) ద్వితీయ బహుమతి సాధించారు ఈ నెల 23న విశాఖపట్నంలో జరుగబోయి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా పాఠశాల అధ్యక్షులు శ్రీ కందుల మల్లికార్జున రావు డైరెక్టర్ శ్రీ మేకల రాము ప్రిన్సిపాల్ శ్రీ ఐ. చిన్న జోస్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు

## "ఎస్ఓ మేడం ఉంటే మేము ఉండము".. వాంకిడి కేజీవిపిలో ఉద్రిక్తత

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21**

వాంకిడి మండల కేంద్రంలో ఉన్న కేజీవిపి (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం)లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది.



విద్యాలయంలో పనిచేస్తున్న ఎస్ఓ మేడం తమను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపిస్తూ విద్యార్థినులు తరగతులను బహిష్కరించారు.ఎస్ఓ మేడం అవమానకరమైన మాటలతో ప్రవర్తిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. తమను అనుచిత పదజాలంతో దూషిస్తూ, మానసిక హింసకు గురి చేస్తున్నారని వాపోయారు.ఈ నేపథ్యంలో విద్యార్థినులు తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి నిరసన వ్యక్తం చేస్తూ బైఠాయించారు. "ఎస్ఓ మేడం ఉంటే మేము విద్యాలయంలో ఉండలేము" అంటూ అధికారులకు తమ గోడు వినిపించారు.
విద్యార్థినుల నిరసనతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థినులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. ఈ ఘటనపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# బిఆర్ఎస్ నూతన సర్పంచులకు సన్మానం

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21**

**- లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సన్మానం**



లక్ష్మీదేవి పల్లి :కొత్తగూడెం నియోజకవర్గం మాజీ మంత్రి కొత్తగూడెం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ వనమావెంకటేశ్వరరావు నాయకత్వంలో 17 డిసెంబర్ 2025న జరిగిన స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్అభ్యర్థి గట్టుమల్ల గ్రామపంచాయతీ నుండి గెలుపొందిన బట్టు కనకరాజు ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీ నుండి ఉప సర్పంచ్ గా ఎన్నుకోబడిన ఎర్రబడి శ్రీను గడ్డిగుట్ట గ్రామపంచాయతీ ఉపసర్పంచ్గా ఎన్నుకోబడిన బట్టు స్వరూప ని బి ఆర్ ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో ప్రశాంత్ నగర్ వార్డు మెంబర్ శ్రీకాంత్ నాయక్ , మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్ పాషా, మాజీ సర్పంచులు కోరెం చంద్రశేఖర్, తాడూరి రజాక్,బి ఆర్ ఎస్ నాయకులు పొదిలి వెంకటాచలం గోనె సురేష్, భానోత్ రవి ,లావుడియా ప్రసాద్, లావుడియా వెంకటేష్, బట్టు రవి, లావుడియా ప్రసాద్, గట్టు మల్ల వార్డ్ నెంబర్లు పడిగా నాగరాజు, చీమల రవీందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# టీజీటీడబ్ల్యూఆర్‌డీసీ పాల్వంచలో జాతీయ సదస్సు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21**

ఇ సెమినార్ లో ముఖ్య అతిధిలుగా : పి. అజయ్ కుమార్ మేనేజర్, టి జి ఆర్ ఈ డి సి ఓ జి. మహేందర్ ఎస్.ఇ(ఆపరేషన్స్) టీజీనడీపీసీల్ భద్రాద్రి కొత్తగూడెం డాక్టర్ జి. పాల్ దేవదానం ఫిజిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ ,యెమ్మిగనూర్, కర్నూలు ఏపీ.అంశం : విక్షిత్ భారత్ 2047 కోసం శక్తి పరిరక్షణ మరియు స్థిరత్వం. టాపిక్ : ఎనర్జీ కన్సర్వేషన్ అండ్



సూస్తాయినాబిలిటీ ఫర్ వికజిట్ భరత్ 2047 .ఇంధన పొదుపు వారోత్సవాలు అంటే విద్యార్థులు కు విద్యుత్, ఇంధన పొదుపు ఆవశ్యకతపై అవగాహన కల్పించడం, దీనికోసం జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాలను నిర్వహిస్తోంది, ఇందులో భాగంగా ర్యాలీలు, పోస్టర్ విడుదలలు, విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తూ 5 స్టార్ రేటింగ్ పరికరాలు, ఎల్ఈడి లైట్లు వాడటం, అవసరం లేనప్పుడు స్విచ్ ఆఫ్ చేయడం వంటివి ప్రోత్సహిస్తున్నారు. ముఖ్య ఉద్దేశ్యం ఒక యూనిట్ విద్యుత్ ఆదా చేయడం అంటే రెండు యూనిట్లు ఉత్పత్తి చేయడంతో సమానం అని, విద్యుత్ పొదుపు వల్ల ఇంధనం ఆదా అవుతుందని అవగాహన కల్పించడం.భవిష్యత్ తరాలకు వెలుగునివ్వడానికి ఇంధన పొదుపు మనందరి సామాజిక బాధ్యత అని తెలియ చేసారు .కళాశాల ప్రిన్సిపాల్ పి.అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ ఆర్ సంగీత, ఏవో రాంబాబు, ఫిజిక్స్ హెచ్.ఓ.డి జి సునీత, కె.మానస కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఏరులై పారుతున్న మురికి నీరు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21**

మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని జిహెచ్ఎంసి జవహర్ నగర్ పరిధిలోని వివిధ కాలనీలలో మురికి నీరు ఏరులై ప్రవహిస్తుండగా పట్టించుకునే అధికారులే కరువయ్యారని జవహర్ నగర్ లోని వివిధ ప్రాంత ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాజీవ్ గాంధీ నగర్, సిపిఐ కాలనీ, డెంటల్ కాలేజ్ నుండి గబ్బిలాల పేట అన్ని కాలనీలలో మురుగునీరు కాల్వ ద్వారానే మురికి నీరు బయటకు వెళ్తుంది. కానీ ఈ సమస్య నిరంతర ప్రక్రియగా జరుగుతూనే ఉన్నది. ఇప్పటివరకు ఎంతోమంది ప్రజాప్రతినిధులకు ఈ సమస్య గురించి విన్నవించినా ప్రజాప్రతినిధులు, అధికారులు, పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా గబ్బిలాల పేటలోని పరిసర ప్రాంత ప్రజలకు ఇబ్బందికరంగా మారిన అపరిశుభ్రతకు నిలయంగా మారిన ఈ మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్య ఇప్పటినుండి లేదని గ్రామపంచాయతీ ఏర్పడ్డప్పటినుంచి నేటి జిహెచ్ఎంసి గా మారిన క్రమం వరకు ఈ మురికి



కాలువ మాత్రం ఇప్పటివరకు కూడా పరిష్కారం కాకుండానే ఉన్నదని ఇప్పటికైనా చిన్న పిల్లలు వ ృద్దులు మహిళలు నడవడానికి ఇబ్బందికరంగా ఉండడంవల్ల మురికి కాల్వల వల్ల దోమలు ఈగలు కుక్కలు మొదలగునవి స్వైర విహారం చేస్తున్నాయని, సూక్ష్మ క్రీముల వల్ల ప్రజలకు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్లు మొదలగు అంటు వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అధికారులు మున్సిపల్ సిబ్బంది పట్టించుకోకపోవడం దురద ృష్టకరమని ఇప్పటికైనా అధికారులు స్పందించి దీనికి శాశ్వత పరిష్కారం చూపించాలని జవహర్ నగర్ ప్రజలు కోరుకుంటున్నారు.

# మల్లికాంబ కేంద్రానికి అప్టస్ సీఎస్ఆర్ చేయూత

**- నూతన ఫిజియోథెరపీ, తరగతి గదుల ప్రారంభం**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21**

మల్లికాంబ మనోవికాస కేంద్రంలో బధిరులు, మానసిక దివ్యాంగుల అభివ ృద్ధి కోసం అప్టస్ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా నిర్మించిన నూతన ఫిజియోథెరపీ కేంద్రం, థెరపీ గదులు, ఆధునిక తరగతి గదులను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ వ్యవస్థాపకులు, ఎగ్జిక్యూటివ్



చైర్మన్ యం. ఆనందన్ ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా యం. ఆనందన్ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు అండగా నిలవడం తన జీవిత లక్ష్యమని, ఆ లక్ష్యం నెరవేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దివ్యాంగుల సమగ్ర అభివ ృద్ధికి సమాజం మరింత బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అప్టస్ ఏవీపీ అడ్మిన్ ఇన్‌ఛార్జ్ యం. శంకర్ మాట్లాడుతూ, తమ సంస్థ దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాల్లో 350 బ్రాంచీలతో సేవలు అందిస్తోందని తెలిపారు. తెలంగాణలో సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా మల్లికాంబ మనోవికాస కేంద్రానికి తొలిసారిగా సహకారం అందించామని చెప్పారు. మానసిక దివ్యాంగుల కోసం స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ గదులు, బధిరుల కోసం అత్యాధునిక తరగతి గదులను నిర్మించి అందించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. మల్లికాంబ సంస్థ నిర్వాహకురాలు బండ రామలీల మాట్లాడుతూ, గత 24 ఏళ్ళుగా ఎదుర్కొంటున్న వసతుల కొరత ఈ నూతన గదుల నిర్మాణంతో చాలా వరకు తీరిందని అన్నారు. కార్యక్రమంలో అప్టస్ తెలంగాణ స్టేట్ హెడ్ యం. జయశంకర్, సీనియర్ మేనేజర్ రాజసింగ్, దయానిధి పాల్గొన్నారు. అలాగే మల్లికాంబ సంస్థ ప్రతినిధులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కానఫరెన్స్ ద్వారా సమీక్ష

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21**

నిర్వహించిన జిఎం(పర్సనల్) వెళౌరే సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ సింగరేణి :ప్రధాన కార్యలయ జిఎం(పర్సనల్) వెళౌరే సిఎస్ఆర్ ఛాంబర్ నుండి జనరల్ మేనేజర్(పర్సనల్) వెళౌరే సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో శనివారం నాడు వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు.ఈ సంధర్భముగా జనరల్ మేనేజర్(పర్సనల్) వెళౌరే సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ఏరియాల వారీగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కారుణ్యనియామకాల ద్వారా సంస్థలో నియామకమయ్యే వారసుల కు సంబందించిన ఓఎస్ఎల్ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని,సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ యొక్క జీవన్ ప్రమాన్ (డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్) రెన్యూవల్ ల గురించి ఈపిఆర్ నందు ఉద్యోగి జీవిత భాగస్వామి/ కుటుంబ సభ్యుల యొక్క పూర్తి వివరాలను నమోదు చేయటం విషయాల గురించి సమీక్షించి,



కారుణ్య నియమకాలు టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుల ప్రక్రియలను కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమములో జనరల్ మేనేజర్(పర్సనల్) వెళౌరే సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు,ఎస్.వేంకటేశ్వర రావు బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, కే.ప్రవీణ్ కుమార్, సీనియర్ పిఓలు ఎం.శ్రీనివాస్, బి.రణదీప్ గౌడ్, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, సీనియర్ ఆసిస్టంట్ ఎం.శ్యామ్ కిరణ్ అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు వీడియో కానారేన్స్ ద్వారా పాల్గొన్నారు.

# గ్యాస్ కోసం జనాల గగ్గోలు!

**- నర్సంపేటలో ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ అవకతవకలు**
**- 15 రోజులుగా అందని సిలిండర్లు, స్పందించని మేనేజర్**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21**

వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్‌లో వంట గ్యాస్ సమస్య సామాన్య ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. స్థానిక ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల నిర్లక్ష్యంతో వినియోగదారులు రోజుల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండు వారాల క్రితమే బుక్ చేసిన సిలిండర్లు ఇప్పటికీ అందకపోవడంతో కుటుంబాలు వంట గ్యాస్ లేక అష్టకష్టాలు పడుతున్నాయి. ఏజెన్సీ కార్యాలయానికి వెళ్లి అడిగితే




మేనేజర్ అందుబాటులో ఉండటం లేదని చెప్పడం పరిపాటిగా మారిందని వినియోగదారులు వాపోతున్నారు. ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించినా స్పందన లేకపోవడంతో తమ సమస్య ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. గంటల తరబడి ఏజెన్సీ చుట్టూ తిరిగినా ఫలితం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాధారణ వినియోగదారులకు “స్టాక్ లేదు” అని చెబుతూనే, ఎక్కువ డబ్బులు చెల్లించే వారికి మాత్రం గుట్టుచప్పుడు కాకుండా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకరికి రావాల్సిన సిలిండర్లను మరొకరికి మళ్లించి అక్రమంగా విక్రయాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. కొందరు సిబ్బంది కుమ్మక్కై ఈ వ్యవహారం నడుపుతున్నారన్న అనుమానాలు బలంగా ఉన్నాయి. గ్యాస్ బుక్ చేసి రెండు వారాలు దాటినా సరఫరా కాకపోవడంతో ఏజెన్సీ చుట్టూ తిరగలేక ప్రజలు నిస్సహాయ స్థితిలో ఉన్నారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఈ అవకతవకలను అరికట్టాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మేనేజర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారులను వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

**పది రోజుల్లో అక్రిడిటేషన్ కార్డుల జీఓ వచ్చే ఏడాది ఇళ్ల స్థలాలపై తీపి కబురు**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21**

జర్నలిస్టుల చిరకాల సమస్యలైన అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల అంశాలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గ ృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్. కన్వెన్షన్ హాల్‌లో




నిర్వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్లుజెఎఫ్) జిల్లా మహాసభలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉండగా, అనివార్య కారణాలతో హైదరాబాద్ వెళ్లాల్సి రావడంతో ఫోన్ ద్వారా జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకోబోయే కీలక నిర?యాలను వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియ తుది దశకు చేరుకుందని మంత్రి తెలిపారు. రాబోయే పది రోజుల్లోనే అక్రిడిటేషన్ కార్డులకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు (జీఓ) విడుదల చేస్తామని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఇళ్ల స్థలాల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇప్పటికే విస్త ృతంగా చర్చించామని మంత్రి చెప్పారు. గతంలో సుప్రీంకోర్టు ఉత్తర్వులు, న్యాయపరమైన చిక్కుల వల్ల కొంత ఆలస్యం జరిగినా, వాటన్నింటిని అధిగమించి వచ్చే ఏడాది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై ప్రభుత్వం నుంచి తీపి కబురు అందిస్తామని ప్రకటించారు. జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కాపాడటమే తమ ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఫెడరేషన్ నాయకులు, సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# డోలాక్ కన్జర్లు గజ్జల డబ్బు తాళాలు ఇప్పించారు అభినందనలు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21**

కొత్త సంవత్సరం లో, ని రుపేద అయ్యప్ప స్వాములకు, ఉచితంగా భజన చేయాలి అన్న అనగానే వెంటనే స్పందించిన, కాచిగూడ, ఉద్యమకారులు బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , ఓం ప్రకాష్ యాదవ్,అన్న కి చెప్పగానే, అన్న వెంటనే స్పందిగించి డోలాక్ కంజార్లు గజ్జెల డప్పు తాళాలు ఇప్పించారు, వారికీ ఎల్లప్పుడు అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు కలగాలని కోరుకుంటు, ప్రతి సంవత్సరం అయ్యప్పలకు ఉచిత భజన కార్యక్రమాలు నిర్వహిస్తూ అంబర్పేట్ నియోజకవర్గంలో ఉన్న అన్ని



దేవాలయాల్లో భజన చేస్తు, దర్శించుకుంటాము, శనివారం,సి పి ల్ వెంకటేశ్వర స్వామి టెంపుల్, ఆదివారం సెలవు, సోమవారం న్యూ పటేల్ నగర్ శివయ్య టెంపుల్, మంగళవారం, పటేల్ నగర్ ప్రసన్నంజనేయ టెంపుల్, బుధవారం, గురువాయుర్ అయ్యప్ప స్వామి టెంపుల్,గురువారం సాయిబాబా టెంపుల్, శుక్రవారం, కాచిగూడ శ్రీ క ృష? టెంపుల్,భజన కార్యక్రమాలు జరుగును, జనవరి మొదటి వారం నుండి భజనలు ప్రారంభం, ఈ కార్యక్రమాలు చెయ్యాలని చెప్పి నా వెంట ఉంటున్న, నవీన్ ముదిరాజ్, అశోక్ స్వామి, నవీన్ కుమార్ ( మున్నా స్వామి ) దేవానంద్, నర్సింహా గంగపుత్ర, మా యొక్క భజన టీమ్, మేము చేసే మంచి కార్యక్రమానికి నియోజకవర్గం లోని రాజకీయ పెద్దలు, మాకు మ్యూజిక్ ఇన్స్ట్రుమెంట్స్ ఇప్పించి మాకు సహకారస్తే ప్రతి యేటా చాలా మంది అయ్యప్పలకు ఫ్రీగా%% భజన చేసే అవకాశం మీరు కల్పిస్తారని కోరుకుంటు క ృతజ్ఞతలు

సింగర్,బోయ వెంకట రమణ
నవీన్ ముదిరాజ్ ప్రేమ్ నగర్

# భారత్ హ్యుందాయ్ నిరుద్యోగులకు జాబ్ మేళా

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 21**

కొత్తగూడెం : భద్రాద్రికొత్తగూడెం జిల్లా లోని నిరుద్యోగ యువకులకు భారత్ హ్యుందాయ్ ప్రైవేట్ లిమిటెడ్, కొత్తగూడెం నందు పనిచేయుటకు మొత్తం (10) ఖాళీలకు గాను ఉద్యోగాలు కలిపించేందుకు, ఉపాధి కల్పనా శాఖా ఆధ్వర్యంలో డిసెంబర్ 22 అనగ సోమవారం నాడు జాబ్ మేళ, భారత్ హ్యుందాయ్ ప్రైవేట్ లిమిటెడ్ చుంచుపల్లి , కొత్తగూడెం షోరూమ్ , నందు నిర్వహించబడుతుంది. కావున



ఈ సదావకాశాన్ని 22 నుండి 30 సంవత్సరముల గల నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధికల్పనశాఖాధికారి కొండపల్లి శ్రీరామ్ తెలియచేయుచున్నారు. కావున అభ్యర్థులు ఉదయం 10.00 గంటల నుంచే ఇంటర్వ్యూ కొరకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో వచ్చి తమ పేరు నమోదు చేసుకోగలరు. సంప్రదించవలసిన నెంబర్ హెచ్ ఆర్ సెల్ నెంబర్ : 7036902902 ఫోన్ చేయగలరని జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ భద్రాద్రి కొత్తగూడెం వారు తెలియజేసినారు




# 'మదరాసి' మూవీ రివ్యూ

నటీనటులు: శివ కార్తికేయన్– రుక్మిణి వసంత్– విద్యుత్ జమ్వాల్– బిజు మీనన్– విక్రాంత్ – షబీర్ కల్లరక్కల్ తదితరులు

సంగీతం: అనిరుధ్ రవిచందర్

ఛాయాగ్రహణం: సుదీప్ ఎలమాన్

నిర్మాణం: శ్రీ లక్ష్మీ మూవీస్

రచన-దర్శకత్వం: మురుగదాస్

రమణ.. గజిని.. తుపాకి.. కత్తి లాంటి చిత్రాలతో ఒకప్పుడు బ్లాక్ బస్టర్లు కొట్టి సౌత్ ఇండియన్ సినిమాలో ఒక వెలుగు వెలిగాడు మురుగదాస్. కానీ గత దశాబ్ద కాలంలో ఆయనకు అన్నీ చేదు అనుభవాలే మిగిలాయి. ఇప్పుడాయన సూపర్ ఫామ్ లో ఉన్న శివ కార్తికేయన్ కథానాయకుడిగా 'మదరాసి' చిత్రాన్ని రూపొందించాడు. మరి ఈ చిత్రంతో మురుగదాస్ మళ్లీ తన ముద్రను చూపించాడా? సక్సెస్ కోసం ఆయన నిరీక్షణ ఫలించిందా? చూద్దాం పదండి.

## కథ:

రఘు (శివ కార్తికేయన్) ఒక అనాథ. 14 ఏళ్ల వయసులోనే ఒక ప్రమాదంలో కుటుంబం మొత్తాన్ని కోల్పోయిన అతను.. ఆ షాక్ లో మానసిక సమస్యలు ఎదుర్కొంటాడు. ఎవరు సమస్యలో ఉన్నా వాళ్లను తన కుటుంబ సభ్యులుగా భావించి సాయం చేస్తుంటాడు. ఈ గుణం చూసి మాలతి (రుక్మిణి వసంత్) అతణ్ని ప్రేమిస్తుంది. అతనూ ఆమె ప్రేమలో పడతాడు. కానీ ఉన్నట్లుండి రుక్మిణి రఘును వదిలేసి వెళ్లిపోతుంది. అదే సమయంలో గన్ స్మగ్లింగ్ చేసే ఒక మాఫియాను అడ్డుకోవడానికి పోలీసులు రఘును పావుగా ఉపయోగించుకోవాలనుకుంటారు. మరి మాలతికి దూరమైన రఘు.. ఈ మిషన్లో భాగం అయ్యాడా.. ఆ మాఫియాను ఢీకొట్టి అతను పోలీసులు చేపట్టిన మిషన్ విజయవంతం చేశాడా.. మాలతిని తిరిగి కలిశాడా లేదా అన్నది మిగతా కథ.

## కథనం-విశ్లేషణ:

ఒకప్పుడు శంకర్ తరహాలోనే సామాజికాంశాలతో ముడిపడ్డ కథలను కమర్షియల్ గా వర్కవుట్ చేయడంలో మురుగదాస్ కు తనకంటూ ఒక ప్రత్యేక స్టైల్ ఉండేది. అందుకు రమణ.. కత్తి లాంటి చిత్రాలు ఉదాహరణ. అదే సమయంలో అప్పుడప్పుడూ ఏదో ఒక యునీక్ పాయింట్ తీసుకుని దానికి యాక్షన్.. ఎంటర్టైన్మెంట్ జోడించి వావ్ అనిపించేవాడు. గజిని.. తుపాకి లాంటి సినిమాలు ఈ కోవలోనివే. కానీ 'స్పైడర్' నుంచి ఆయన కథలేవీ వర్కవుట్ కాలేదు. ఏ తరహా కథ ట్రై చేసినా తన ముద్రను చూపించలేకపోతున్నాడు. సినిమా సినిమాకూ టచ్ కోల్పోతూ.. ఎలాంటి దర్శకుడికైనా ఒక దశలో పతనం తప్పదని రుజువు చేశాడు మురుగదాస్. ఇక మునుపటి మురుగదాస్ ను మళ్లీ చూడలేమనుకున్న దశలో 'మదరాసి'తో తన ఒకప్పటి సిగ్నేచర్ చూపించడానికి కొంచెం సిన్సియర్ గానే ప్రయత్నించాడు మురుగ. కానీ పాత మురుగ అలా వస్తూ పోతూ ఉంటాడు తప్ప.. కన్సిస్టెన్సీ మాత్రం కనిపించదు. ఏదో ప్రత్యేకంగా చూడబోతున్నామనే కాస్త ఆశలు రేగడం.. అంతలోనే నిట్టూర్పు అవహించడం.. ఇలా ఎత్తుపల్లాలతో సాగే సినిమా.. మదరాసి.

స్థూలంగా చెప్పాలంటే మురుగదాస్ గత చిత్రాలతో పోలిస్తే ఇది బెటర్ కానీ.. ఆయన ప్రైమ్ సినిమాలను మాత్రం మ్యాచ్ చేయలేకపోయింది.తన ఫిల్మోగ్రఫీలో చాలా స్పెషల్ అనదగ్గ తుపాకీ-గజినీ చిత్రాలనే స్ఫూర్తిగా తీసుకుని.. వాటి నుంచి ఒక మిక్చర్ పొట్లం లాంటి సినిమా తీయడానికి ప్రయత్నించాడు మదరాసిలో మురుగదాస్. ఒక క్రైమ్ రాకెట్.. దాన్ని నడిపించే పవర్ ఫుల్ విలన్.. అతను చేపట్టిన ప్రమాదకర మిషన్ ను ఆపడానికి పోలీసుల చేతిలో ఆయుధంలా మారిన హీరో. అతడికో మానసిక సమస్య.. ఇదీ బేసిక్ స్టోరీ. హీరోకు ఉన్న మానసిక సమస్య చుట్టూ కొంచెం కొత్తగా సన్నివేశాలు నడిపించడానికి ప్రయత్నించాడు మురుగదాస్. అలాగే తమిళనాడులో సామాన్యుల చేతుల్లోకి తుపాకీలు ఇచ్చి గన్ కల్చర్ పెంచాలని చూసే సిండికేట్.. దాని చుట్టూ సెటప్ కూడా ఇంట్రెస్టింగ్ గానే అనిపిస్తుంది. ఈ రెండు పాయింట్ల మీద నడిపించిన కొన్ని ఎపిసోడ్లు ప్రేక్షకులను ఎంగేజ్ చేస్తాయి. కానీ హీరోయిన్ తో రొమాంటిక్ ట్రాక్ మాత్రం తేలిపోయింది. మామూలుగా సినిమాల్లో హీరోలు ఎవరికో సాయం చేయడం కోసం గొడవలకు వెళ్తే హీరోయిన్లు అడ్డం పడుతుంటారు. వాళ్లకు దూరం అయిపోతుంటారు. కానీ ఇక్కడ మాత్రం హీరో అలా సాయం చేయడానికి తాను అడ్డు అనుకుని హీరోయిన్ అతడికి దూరం అవుతుంది. ఇది కొత్తదనం అని మురుగదాస్ అనుకున్నాడేమో కానీ.. అదంత లాజికల్ గా అనిపించదు. దీని మీదే కథ మలుపు తిరగడంతో అది సహజంగా అనిపించక కథ గాడి తప్పిన ఫీలింగ్ కలుగుతుంది.హీరో మిషన్ మొదలుపెట్టక ముందు వరకు ఇంట్రెస్టింగ్ గా అనిపించే మదరాసి.. ఆ తర్వాత మాత్రం అంత ఎంగేజింగ్ గా అనిపించదు. ముఖ్యంగా ద్వితీయార్ధంలో కథ పెద్దగా ముందుకు కదలక.. రిపిటీటివ్ గా అనిపించే సన్నివేశాలతో ప్రేక్షకుల సహనానికి పరీక్ష తప్పదు. అంత పెద్ద విలన్ సింపుల్ గా హీరో చేతికి దొరికిపోవడంతో ఆ పాత్ర బలం తగ్గిపోయింది. ఆ తర్వాత కథ అనేక మలుపులు తిరుగుతున్నా.. ఉత్కంఠ మాత్రం కనిపించదు. హీరో పాత్రతో కొన్ని విచిత్ర విన్యాసాలు చేయించాలని చూసిన సన్నివేశాల వరకు ఓకే అనిపించినా.. మిగతా వ్యవహారమంతా బోరింగ్ గా అనిపిస్తుంది. లాజిక్కులు లేని సీన్లు మదరాసి గ్రాఫ్ ను అంతకంతకూ తగ్గించేస్తాయి. ఓవైపు తుపాలు బాంబుల మోత.. ఇంకోవైపు యాక్షన్ సీక్వెన్సులతో ద్వితీయార్ధం గందరగోళంగా అనిపిస్తుంది. పతాక సన్నివేశాలు ఓ మోస్తరుగా అనిపిస్తాయి. తుపాకి సినిమాలో మాదిరి విలన్ బలంగా ఉండుంటే.. హీరో పాత్రకు కూడా ఎలివేషన్ ఉండేది. అందులోనూ అక్కడా ఇక్కడా విలన్ విద్యుతే కావడంతో తేడా స్పష్టంగా కనిపిస్తుంది. ప్రథమార్ధంలో ఉన్నట్లు కథలు మలుపులు లేకపోవడం.. విలన్ పాత్ర వీకైపోవడం.. లాజిక్కులు లేని సన్నివేశాల వల్ల సెకండాఫ్ లో మదరాసి స్థాయి తగ్గి చివరికి సోసో సినిమాగా మిగిలిపోయింది. మొత్తంగా చూస్తే శివ కార్తికేయన్ కోసం.. యాక్షన్ సన్నివేశాల కోసం అయితే మదరాసిపై ఒక లుక్ వేయొచ్చు. అంతకుమించి ఆశిస్తే కష్టం.

## నటీనటులు:

శివ కార్తికేయన్ మంచి పెర్ఫార్మర్ అని మరోసారి రుజువు చేశాడు. మానసిక సమస్యలతో పోరాడుతూ.. కొన్నిసార్లు వైల్డ్ గా ప్రవర్తించే కుర్రాడి పాత్రలో అతను చక్కటి పెర్ఫార్మెన్స్ ఇచ్చాడు. పాత్రను.. పరిస్థితులను బట్టి అమాయకత్వాన్ని.. హింసాత్మక ప్రవృత్తిని సరిగ్గా చూపించాడు. యాక్షన్ ఎపిసోడ్లలో శివ అదరగొట్టాడు. హీరోయిన్ రుక్మిణి వసంత్ కు కథలో కీలక పాత్రే దక్కింది. ఆమె అందంతో.. నటనతో ఆకట్టుకుంది. విలన్ విద్యుత్ జమ్వాల్ క్యారెక్టర్ తుపాకీ స్థాయిలో లేదు. తన పరిధిలో అతను బాగానే నటించాడు. మరో విలన్ షబీర్ మెప్పించాడు. బిజు మీనన్ స్థాయికి తగ్గ పాత్రను మురుగదాస్ డిజైన్ చెయ్యలేదు. మిగతా నటులంతా మామూలే.

## సాంకేతిక వర్గం:

అనిరుధ్ మ్యూజిక్ మీద ఎక్కువ అంచనాలు పెట్టుకుంటే కష్టమే. తన పాటల్లో ఏదీ అంత కిక్ ఇవ్వదు. తన మార్కు మిస్ అయింది. బీజీఎం విషయంలోనూ అనిరుధ్ తనకున్న పేరును ఇందులో నిలబెట్టలేక పోయాడు. హీరో థీమ్ మ్యూజిక్ బావున్నా మిగతా స్కోర్ అంతా మామూలుగా అనిపిస్తుంది. సుదీప్ ఎలమాన్ సినిమాటోగ్రఫీ బాగుంది. నిర్మాణ విలువలకు ఢోకా లేదు. మురుగదాస్ గత చిత్రాలతో పోలిస్తే రచయితగా.. దర్శకుడిగా మెరుగైన పనితనమే చూపించాడు. ఆయన ఎంచుకున్న కథ ఆసక్తికరంగానే ఉంది. స్క్రీన్ ప్లే విషయంలోనూ కసరత్తు చేశాడు. కానీ ఒకప్పటి ఆయన చిత్రాల్లో మాదిరి ఉత్కంఠ రేకెత్తించలేక పోయాడు. ముఖ్యంగా ప్రధాన పాత్రల చిత్రణ కూడా అనుకున్నంత బలంగా లేదు. ద్వితీయార్థంలో మురుగ తన స్పార్క్ చూపించలేకపోయాడు.

**చివరగా: మదరాసి.. కాస్త మెరిసి..**

**రేటింగ్– 2.25/5**



# రెండు కళ్లు మూసుకున్నా.. లాగు మరి నీ వైపు!

రమ్య పసుపులేటి.. పేరుకు తగ్గట్టే అందం అభినయంతో ఆకట్టుకున్న నేటితరం తెలుగమ్మాయి. రమ్య పసుపులేటి.. పేరుకు తగ్గట్టే అందం అభినయంతో ఆకట్టుకున్న నేటితరం తెలుగమ్మాయి. 2018లో హుషారు సినిమాతో తెరంగేట్రం చేసిన ఈ బ్యూటీ కమిట్‌మెంట్ (2020), పంచాక్షరి (2019), (2024), మారుతి నగర్ సుబ్రమణ్యం లాంటి చిత్రాలలో నటించింది. వెబ్ సిరీస్ లోను తనదైన నటనతో ఆకట్టుకుంది. పలు వాణిజ్య ప్రకటనలలో కనిపించింది. డిజిటల్ మాధ్యమాల్లో బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించింది. రమ్య ఆల్ రౌండర్ నైపుణ్యం అభిమానులను ఎంతగానో ఆశ్చర్యపరుస్తుంది. తన నటనా వృత్తికి మించి రమ్య పసుపులేటి ఒక స్పెషలిస్ట్ ఫ్యాషన్ బ్లాగర్.. సోషల్ మీడియా పర్సనాలిటీ. నేటితరానికి స్ఫూర్తినిచ్చే ఫ్యాషన్ కంటెంట్ సృష్టికర్త. రమ్య ఫ్యాషన్ కంటెంట్ దక్షిణ భారతదేశం అంతటా యూత్ కు స్ఫూర్తి. రమ్య ఫ్యాషన్ సెన్స్ ట్రెడిషన్ ఎంతో ప్రత్యేకమైనవి. తాజాగా ఇన్ స్టా మాధ్యమంగా రమ్య పసుపులేటి షేర్ చేసిన శారీ లుక్ వైరల్ గా దూసుకెళుతోంది. వాలు కనులతో మాయ చేస్తున్న ఈ బ్యూటీ, చీరలో ముగ్ధమనోహర రూపంతో కట్టి పడేస్తోంది. – రెండు కళ్లు మూసుకున్నా.. లాగు మరి నీ వైపు!– అనే క్యాప్షన్ తో టీజ్ చేసింది రమ్య. ఈ బ్యూటీ తదుపరి ప్రాజెక్టుల గురించిన వివరాలు తెలియాల్సి ఉంది.

# తేజ సజ్జా 'మిరాయ్'.. రన్ టైమ్ ఎంతంటే?




టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా లీడ్ రోల్ లో నటించిన మిరాయ్ మూవీ.. ఇప్పుడు మరో వారం రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా లీడ్ రోల్ లో నటించిన మిరాయ్ మూవీ.. ఇప్పుడు మరో వారం రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఫాంటసీ మిస్టరీ థ్రిల్లర్ గా రూపొందుతున్న ఆ సినిమాలో తేజ సూపర్ యోధగా కనిపించనున్నారు. సూపర్ హీరో జోనర్ లో రానున్న ఆ చిత్రంలో రితికా నాయక్ హీరోయిన్ గా నటిస్తున్నారు. మంచు మనోజ్ విలన్ గా కనిపించనున్నారు. జగపతి బాబు, శ్రియా శరన్, జయరాం తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తుండగా.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నారు. విజువల్ వండర్ గా సినిమాను గ్రాండ్ గా తెరకెక్కిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఆ సినిమాకు గౌర హరి మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే మిరాయ్ పై ఆడియన్స్, ఫ్యాన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. పోస్టర్స్, టీజర్, ట్రైలర్ సహా ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ అందుకుంది.. అందుకుంటోంది.. సామ్రాట్ అశోకుడు కాలానికి చెందిన తొమ్మిది గ్రంథాల చుట్టూ సినిమా కథ తిరుగుతున్నట్లు క్లారిటీ వచ్చేసింది. దీంతో మూవీ కోసం అంతా ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. అదే సమయంలో పాన్ ఇండియా రేంజ్ లో సినిమా విడుదల కానుంది. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న మిరాయ్.. రిలీజ్ కు కూడా రెడీ అవుతుంది. రీసెంట్ గా సెన్సార్ ఫార్మాలిటీస్ పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ నుంచి సర్టిఫికేట్ పొందింది. దాన్ని ధృవీకరిస్తూ మేకర్స్ అంచనాలు పెంచారు. సినిమాలోని కంటెంట్, విజువల్స్ ప్రతి ప్రేక్షకుడిని కచ్చితంగా ఆకట్టుకుంటాయిని ధీమా వ్యక్తం చేశారు. అయితే సినిమాకు మొత్తం రన్ టైమ్ ను 169 నిమిషాలు (అంటే 2 గంటల 49 నిమిషాలు) గా లాక్ చేశారు. దీంతో ఆడియన్స్ కు రెండు గంటలకు పైగా ఒక అద్భుతమైన విజువల్ జర్నీ ఉండనుందన్నమాట. మిరాయ్ ది క్రిస్పీ రన్ టైమ్ అనే చెప్పాలి. కాగా.. తేజ సజ్జా ఇప్పటికే హనుమాన్ మూవీతో బ్లాక్ హిట్ ను సొంతం చేసుకున్నారు. ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన ఆ సినిమాతో పాన్ ఇండియా రేంజ్ లో అలరించారు. భారీ వసూళ్లను రాబట్టారు. ఇప్పుడు మిరాయ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. మరి మంచి అంచనాల మధ్య రిలీజ్ అవ్వనున్న ఆ మూవీతో ఎలాంటి హిట్ అందుకుంటారో తెలియాలంటే వేచి చూడాలి.

# ప్రభాస్ వర్సెస్ రజనీ.. మళ్లీ బాక్సాఫీస్ క్లాష్



రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస ప్రాజెక్ట్ లతో బీజీగా ఉన్నారు. ఐదు పాన్ఇండియా సినిమాలు లైన్ లో పెట్టారు. అందులో ముందుగా రాజాసాబ్ విడుదల కానుంది.రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస ప్రాజెక్ట్ లతో బీజీగా ఉన్నారు. ఐదు పాన్ఇండియా సినిమాలు లైన్ లో పెట్టారు. అందులో ముందుగా రాజాసాబ్ విడుదల కానుంది. ఈ చిత్రం జనవరి 09న రిలీజ్ కు రెడీ అవుతుంది. దీనిత తర్వాత హను రాఘవపూడితో ఆయన ఫౌజీ చేస్తున్నారు. ఈ సినిమా ఇప్పిటికే ప్రారంభమమైంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇప్పటికే ప్రభాస్ పై కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. ఈ సినిమా పీరియాడిక్ డ్రామా గా తెరకెక్కుతుంది. ఇందులో ఇమాన్వి హీరోయిన్ గా నటిస్తోంది. ప్రభాస్ ను ఇప్పటిదాకా డార్లింగ్ గా చూసిన అభిమానులు ఇందులో వారియర్ గా చూడనున్నారు. ప్రముఖ ప్రొడక్షన్ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తుంది. అయితే హను రాఘవపూడి ఇదివరకు తెరక్కించిన సీతారామం మంచి సక్సెస్ అందుకుంది. ఫీల్ గుడ్ లవ్ స్టోరీగా వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులను మెప్పించింది. ఈ సినిమాలో కూడా ప్రభాస్ కు ఓ అందమైన ప్రేమ కథతో పాటు వారియర్ గా చూపించనుండడంతో అంచనాలు పెరిగిపోయాయి. ఇక ఈ సినిమా షూటింగ్ వీలైనంత త్వరగా కంప్లీట్ చేసుకొని.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు చూసుకోవాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే బ్యాలెన్స్ పనులన్నీ పూర్తి చేసి 2026 ఆగస్టు 13న థియేటర్లలోకి వచ్చేలా మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇండిపెండెన్స్ వీకెండ్ ను వాడుకోవాలని భావిస్తున్నారు. అయితే ఇలాంటి పెద్ద సినిమా సోలోగా రావాలని అనుకుంటారు ఎవరైనా. కానీ, ఇక్కడే చిక్కు వచ్చి పడింది. అదే ఆగస్టు 13ను రజనీకాంత్ జైలర్ 2 వాడుకోవాలని చూస్తోంది. అటు కోలీవుడ్ లో రజనీ బడా స్టార్. ఆయనకు బాక్సాఫీస్ క్లాష్ లు కొత్తేం కాదు. కానీ ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. తొలి పార్ట్ బ్లాస్ బస్టర్ అయినందున సీక్వెల్ పై హైప్ ఉంది. అయితే రీసెంట్ గా రజనీ .. వార్ 2తో పోటీకి వచ్చారు. ఈ రేస్ లో రజనీ నెగ్గినప్పటికీ.. అనుకున్నంత కలెక్షన్ రాలేదన్నది నిజం. అందుకే ఎవరైనా సోలో రిలీజ్ చూసుకుంటే బెటర్. ఇంకా టైమ్ ఉంది కాబట్టి చూద్దాం. ఎవరైనా తగ్గుతారు ఏమో

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com